# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
1-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 14

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# జీవన్ రెడ్డికి బంపర్ ఆఫర్!

## బీఆర్ఎస్ లో సెక్రటరీ జనరల్ పదవి

### అధికారంలోకి వస్తే రాజ్యసభ

### కోడలికి జగిత్యాల అసెంబ్లీ టికెట్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**



జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ లో ఒక పదవి ఖరారు చేశారా? ఆయన పార్టీలో చేరకముందే అది డిసైడ్ అయిందా? గులాబీ పార్టీలో భారీ ఆఫర్ తోనే ఆయన పార్టీలో చేరుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధాన్ని జీవన్ రెడ్డి తెంచుకున్న సంగతి తెలిసిందే.

కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన సంగతి విధితమే. మొన్ననే జగిత్యాలలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీలో తనకు జరిగిన అవమానాలను అభిమానులకు వివరించే ప్రయత్నం చేశారు. గౌరవం లేని చోట ఉండలేనని తేల్చి చెప్పారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నుంచి కొంతమంది పెద్దలు మంతనాలు చేశారు. కానీ జీవన్ రెడ్డి మాత్రం వెనక్కి తగ్గలేదు.

2లో

# ప్రచార పర్వంలో మంత్రులు

తెలంగాణలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఇలా ముగిశాయో, లేదో.. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు ఇతర రాష్ట్రాల బాట పట్టారు. ఐదు రాష్ట్రాల్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచార బాధ్యతలు నిర్వహించేందుకు తెలంగాణ మంత్రులు, నేతలను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంచుకుంది. అందులోనూ ప్రత్యేకించి కేరళపై ఏఐసీసీ దృష్టి పెట్టింది. ఆ రాష్ట్రంలో పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న నేపథ్యంలో ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఏఐసీసీ ఉంది. ఈ మేరకు వ్యూహాలకు పదును పెడుతున్న అధిష్ఠానం.. ఇందులో భాగంగానే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని స్టార్ క్యాంపెయినర్‌గా నియమించి కీలక బాధ్యతలు అప్పగించినట్టు తెలిసింది.

3లో



## తెలంగాణ మంత్రివర్గం మొత్తం..

### ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి

### కేరళలో స్టార్ క్యాంపెయినర్ గా రేవంత్ రెడ్డి

### ఎక్కువ మంది మంత్రులకు ఆ రాష్ట్ర బాధ్యతలే

### ఈశాన్య రాష్ట్రాలకు భట్టివిక్రమార్క, పొన్నం

### తమిళనాడు బాధ్యతలు మంత్రి ఉత్తమ్‌కు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

అంతేకాకుండా.. అసెంబ్లీ ఎన్నికలకయ్యే మంచీచెడుల బరువు బాధ్యతలన్నీ తెలంగాణ కాంగ్రెస్ నేతల మీదనే పెట్టినట్టు సమాచారం. కేరళ, అసోం, పుదుచ్చేరిలో పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరగనుంది. దీంతో ఒకవైపు రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతుండగానే, రెవెన్యూ శాఖ మంత్రి

# తెలంగాణ సమాజానికి దగ్గరవుతున్న 'చంద్రబాబు'

ఏపీ సీఎం చంద్రబాబుపై తెలంగాణలో వ్యతిరేకత తగ్గుతోందా? అక్కడ ప్రజలు సానుకూలంగా చూస్తున్నారా? అందుకే అక్కడ నేతలు సైతం చంద్రబాబుతో స్నేహం చేసేందుకు ముందుకు వస్తున్నారా? చంద్రబాబు వ్యతిరేకులు ఇప్పుడు డిఫెన్స్ లో పడ్డారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.

### ఇన్ని రోజులు బాబును చూపి సెంటిమెంట్ రగిలించిన కేసీఆర్

### ఇప్పుడిప్పుడే వాస్తవాలు గ్రహిస్తున్న తెలంగాణ ప్రజలు

### టిడిపి అధినేత పై తగ్గిన ఆగ్రహం

### అందుకే దగ్గరయ్యేందుకు క్యూ కడుతున్న తెలంగాణ నేతలు



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ప్రస్తుతం తెలంగాణ రాజకీయ నేతలతో చంద్రబాబు సఖ్యత గానే గడుపుతున్నారు. వారి ఇళ్లల్లో శుభకార్యాలకు హాజరవుతున్నారు. చంద్రబాబుకు ప్రత్యేక ఆహ్వానాలు కూడా పంపుతున్నారు తెలంగాణ ప్రముఖులు. గతం కంటే పూర్తిగా సీన్ మారింది అనిపిస్తోంది తెలంగాణలో...

2లో



# రాములమ్మ విశ్వరూపం!

### తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చండి

### శాసనమండలిలో విజయశాంతి డిమాండ్

### అదే ఫైర్ బ్రాండ్ ధోరణిలో మహిళా నేత

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఆమెకు ఫైర్ బ్రాండ్ అనే పేరు ఊరకనే రాలేదు. ప్రజల కోసం అవసరమైతే ఎంత దూరానికైనా వెళ్తారు. ఎవరినైనా ప్రశ్నిస్తారు. అవసరం అనుకుంటే పోరాటం చేస్తారు. అది సినిమా రంగంలోనైనా.. రాజకీయరంగంలోనైనా.. తెలంగాణ ఉద్యమంలోనైనా..

2లో

# కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

## ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు

### అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు

### మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత

23లో

# నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

### ఇక శాశ్వత రాజధానిగా అమరావతి

### ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణం

### టిడిపి ఎంపిలు కృష్ణదేవరాయలు, కలిశెట్టి

# నక్సలిజానికి అంతం ఉందా?!

### కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రత్యేక ప్రకటన

### సాయుధ పోరాటం ముగిసిన అధ్యయనం

### ఇప్పుడు అంతా పౌరహక్కులపై సమరం

**క్రైమ్ మిర్రర్, జనరల్ డెస్క్:**
నక్సలిజం.. దశాబ్దాలుగా వినిపిస్తూ వచ్చిన మాట ఇది. భారతదేశ అంతర్గత భద్రతకు అతిపెద్ద సవాల్ గా నిలిచింది. అటువంటి

3లో





# విజయసాయిరెడ్డి యూ టర్న్?!

## వైసీపీలోకి మాజీ ఎంపీ

### సజ్జల ప్లేస్ లోకి వస్తారని ప్రచారం

### కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తొలిసారిగా గళం వినిపించిన సాయిరెడ్డి

### జగన్ దృష్టిలో పడేందుకేనని ప్రచారం

# మర్రిగూడలో భూ వివాదం

23లో

### దున్నేవాడిదే భూమి.. ఉన్నవాడిదే ఇల్లు

### క్షేత్రస్థాయిలో ఆర్డీవో నిర్ధారణ!

### వారసత్వం పేరుతో వస్తే కుదరదు.. సాగులో ఉన్న భూమికే రిజిస్ట్రేషన్!

### మర్రిగూడ బాధితులకు అండగా నిలిచిన రెవెన్యూ యంత్రాంగం.. ఆర్డీవో శ్రీదేవి కీలక ఆదేశాలు.!



# మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

### నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు

### విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ

### 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

# కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

తిరువనంతపురం: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

# తెలంగాణ సమాజానికి దగ్గరవుతున్న 'చంద్రబాబు'

(మొదటి పేజీ తరువాయి)

**చంద్రబాబు అరెస్టు సమయంలో..:** ఏపీలో చంద్రబాబు అరెస్టు సమయంలో భిన్న పరిస్థితి ఉండేది తెలంగాణలో. అప్పట్లో కెసిఆర్ అధికారంలో ఉండేవారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా ఐటి ఉద్యోగుల ఆందోళనలకు కూడా అక్కడి ప్రభుత్వం అడ్డు తగిలిందంటే ఏ స్థాయిలో వ్యతిరేకించేదో అర్థమవుతుంది. వాస్తవానికి తెలంగాణ సమాజంలో చంద్రబాబు పై వ్యతిరేకత పెంచడంలో కెసిఆర్ ది కీలక పాత్ర. ఉద్యమం నాటి నుంచి నేటి వరకు కెసిఆర్ చంద్రబాబును ఆడి పోసుకునేవారు. చాలా చులకనగా మాట్లాడేవారు. తెలంగాణను అడ్డుకుంటుంది చంద్రబాబు అని ప్రజలకు వివరించే ప్రయత్నం చేసేవారు. అందుకే తెలంగాణలో టిడిపి తో పొత్తు పెట్టుకునేందుకు కూడా ఏ పార్టీ ముందుకు రాని విధంగా రాజకీయాలు చేశారు కేసీఆర్.

**వ్యతిరేకం తగ్గింది..**

ఇటీవల జరిగిన పరిణామాలు చూద్దాం. హరీష్ రావు లాంటి గులాబీ పార్టీ అగ్రనేత సైతం చంద్రబాబు గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. అదే పార్టీకి చెందిన మల్లారెడ్డి చంద్రబాబుపై తనకున్న అభిమానాన్ని దాచుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల గురించి చెప్పనవసరం లేదు. కాంగ్రెస్ నేత మైనంపల్లి హనుమంతరావు అయితే ఏకంగా చంద్రబాబుకు పాదాభివందనం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అయితే అమరావతికి వెళ్లి తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు. తన ఇంటికి వచ్చిన చంద్రబాబును చూసి సంతోషం వ్యక్తం చేశారు. బాబు మోహన్ లాంటి నేతలు అయితే చంద్రబాబుతో సన్నిహితంగా మెలిగేందుకు ముందుకు వస్తున్నారు. కెసిఆర్ పార్టీలో పని చేసిన తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు.. ఇలా ఒక్కరేమిటి అంతా ఇప్పుడు చంద్రబాబుతో స్నేహం కోసం ముందుకొస్తున్నారు. అయితే పరిస్థితులకు తగ్గట్టు నడుచుకునే గుణం చంద్రబాబుది. ఖచ్చితంగా పూర్వపు టీం ఏర్పడితే తెలంగాణలో తెలుగుదేశం పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## వ్యూహాత్మక మౌనం..

అయితే చంద్రబాబు వ్యూహాత్మకంగా తెలంగాణ విషయంలో చాలా మౌనం పాటిస్తూ వచ్చారు. తెలంగాణ రాజకీయాల గురించి నోరు తెరిచిన దాఖలాలు కూడా లేవు. ప్రత్యర్థులు ఎంత రెచ్చగొట్టినా ఎప్పుడు రెచ్చిపోలేదు. సమయం వచ్చినప్పుడు చెబుదాం అన్నట్టు ఊరుకున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదు తెలుగుదేశం పార్టీ. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సైతం దూరంగా ఉండిపోయింది పోటీకి. తెలంగాణ సమాజంలో చంద్రబాబు అనే బూచి చూపించి కేసిఆర్ రాజకీయాలు చేశారు. కెసిఆర్ పార్టీలో ఉన్న నేతలు సైతం చంద్రబాబు సన్నిహితులే. కానీ ఏం చేయలేని నిస్సహాయత వారిది. అందుకే తెలంగాణ సమాజం కేసీఆర్ను పక్కన పెట్టిన వరకు.. వారంతా చంద్రబాబుపై తమ అభిమానాన్ని చూపించలేకపోయారు. ఇప్పుడు తెలంగాణ రాజకీయాలనుంచి కెసిఆర్ కనుమరుగవ్వాల్సిన ప్రమాదం ఏర్పడింది. అందుకే వారంతా ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానిస్తున్నారు. చంద్రబాబు గొప్పతనాన్ని వివరిస్తున్నారు.

# మర్రిగూడలో భూ వివాదం



**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** దశాబ్దాల కాలంగా గూడు కట్టుకుని, పన్నులు కడుతూ, కష్టార్జితంతో భూమిని నమ్ముకున్న సామాన్యుల పక్షాన న్యాయం నిలబడిందనే చెప్పుకోవాలి. మర్రిగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 5లో నెలకొన్న భూ తగాదాపై, చండూర్ ఆర్డీవో శ్రీదేవి మంగళవారం చేపట్టిన క్షేత్రస్థాయి విచారణ, బాధితుల్లో కొత్త ఆశలు చిగురింపజేసింది. కాగితాల మీద లెక్కలు కాదు.. కళ్లముందున్న వాస్తవాలే ముఖ్యం అన్నట్లుగా, సాగిన ఈ విచారణతో వివాదానికి ఒక స్పష్టత లభించింది.

**సామాన్యుడి శ్రమపై 'ధరణి' నీడ!**

స్థానికుల కన్నీటి గాథ ప్రకారం.. దశాబ్దాల క్రితమే సర్వే నంబర్ 5లోని భూమిని నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన బాధితులు, అక్కడ ఇళ్లను, విద్యాసంస్థలను నిర్మించుకున్నారు. గ్రామ పంచాయతీ రికార్డుల్లో పేర్లు నమోదు చేయించుకుని, క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తూ ప్రశాంతంగా జీవిస్తున్నారు. అయితే, 2018లో 'ధరణి' పోర్టల్ అమలులోకి వచ్చిన సమయంలో, జరిగిన కొన్ని సాంకేతిక మార్పుల వల్ల, గతంలోనే భూమిని విక్రయించిన వ్యక్తుల వారసులకు పట్టా పాస్ పుస్తకాలు జారీ అయ్యాయి.! అభివృద్ధి చెందుతున్న మర్రిగూడలో భూముల ధరలు పెరగడంతో, ఈ పాస్ పుస్తకాలను ఆసరాగా చేసుకుని, కొంతమంది తామే వారసులమంటూ రంగ ప్రవేశం చేశారు. అమాయక ప్రజలు కట్టుకున్న ఇళ్లను సైతం తమవేనని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు, ప్రయత్నించడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది.

**అధికారుల సమయస్ఫూర్తి - నిలిచిన రిజిస్ట్రేషన్**

ఈ అక్రమ ప్రయత్నాలపై బాధితులు ఐక్యంగా పోరాడి అధికారులను నిలదీశారు.! వాస్తవాలను గ్రహించిన మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, పరిస్థితి తీవ్రతను గుర్తించి వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేశారు. పూర్తి స్థాయి నివేదికను ఆర్డీవోకు సమర్పించగా, మంగళవారం ఆర్డీవో శ్రీదేవి స్వయంగా క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చారు.

**అధికారులు క్షేత్రస్థాయి వాస్తవాలను గుర్తించడం హర్షణీయం**

అక్రమ రిజిస్ట్రేషన్లకు తావు లేకుండా ఆర్డీవో తీసుకున్న నిర్ణయం, సామాన్య ప్రజలకు ఊరటనిచ్చింది.! ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపి, బాధితులకు న్యాయం చేయాలని మర్రిగూడ ప్రజలు కోరుతున్నారు.

**క్షేత్రస్థాయిలో తేలిపోయిన 'వారసుల' వాదన!**

ఆర్డీవో విచారణలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. పట్టా పుస్తకాలు ఉన్నాయని చెప్పుకుంటున్న వారు, క్షేత్రస్థాయిలో తమ స్వాధీనంలో ఉన్న సరైన భూమిని చూపించలేకపోయారు. అక్కడ ఇళ్లు, పలు కట్టడాలు స్పష్టంగా కనిపిస్తుండటంతో అధికారులు విస్మయం వ్యక్తం చేశారు. కేవలం పాస్ పుస్తకాలు ఉన్నంత మాత్రాన, ఇతరుల ఇళ్లను రిజిస్ట్రేషన్ చేయడం కుదరదని, మీకు నిజంగా భూమి ఉంటే అది ఎక్కడ ఉందో చూపించండి.. సాగు చేసుకోండి. అంతవరకు మాత్రమే స్లాట్ బుక్ చేసుకోండని, ప్రజా అభ్యర్థనలను గౌరవించాల్సిందేనని తేల్చి చెప్పారు. ?డిఐఓ ద్వారా సమగ్ర సర్వే చేయించి, ఎంత భూమి సాగులో ఉన్నది, ఎక్కడ ఇళ్లు ఉన్నాయి అనే నివేదిక వచ్చిన తర్వాతే, ఉన్నత అధికారుల నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు.

**తప్పుడు పట్టాలను రద్దు చేయండి**

శాంతిభద్రతల దృష్ట్యా ఎస్ఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు మధ్య ఈ విచారణ సాగింది. ఈ సందర్భంగా బాధితులు అధికారులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. మేము కష్టపడి కొనుక్కున్న భూమి ఇది.. ఇక్కడ సాగు భూమి లేదని అగ్రికల్చర్ అధికారులు రిపోర్ట్ ఇచ్చారని, రైతుబంధు కూడా ఆగిపోయిందని చెప్పుకొచ్చారు. ఇంకా పట్టాల పేరుతో మమ్మల్ని వేధించడం ధర్మమా? అని ప్రశ్నించారు. తప్పుడు పట్టాలను వెంటనే రద్దు చేసి, తమ ఇళ్లకు రక్షణ కల్పించాలని అధికారులను వారు కోరారు.

# రాములమ్మ విశ్వరూపం!

(మొదటి పేజీ తరువాయి)

లేడీస్ సూపర్ స్టార్ విజయశాంతి స్టైల్ వేరు. తాజాగా ఆమె తెలంగాణ శాసనమండలిలో అధికార పార్టీ సభ్యురాలుగా చాలా భావోద్వేగంతో మాట్లాడారు. అందరిలోనూ ఆలోచింపజేశారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సొంత ప్రభుత్వాన్ని సైతం డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ స్పష్టమైన హామీ..**

తెలంగాణ ఉద్యమకారులపై శాసనమండలిలో చర్చ నడిచింది. కెసిఆర్ హయాంలో ఉద్యమ తెలంగాణ కాస్త బంగారు తెలంగాణ గా మారింది. ఈ తరుణంలో తెలంగాణ ఉద్యమకారులపై నిర్లక్ష్యం జరిగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు 25వేల రూపాయల పెన్షన్తో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చింది. అయితే అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు సమీపిస్తోంది. అయినా సరే వారికి న్యాయం జరగలేదు. ఇటువంటి పరిస్థితుల్లో విజయశాంతి శాసనమండలిలో గట్టిగానే వాదనలు వినిపించారు. ఎట్టి పరిస్థితుల్లో వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విజయశాంతి కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## తెలుగు చిత్ర పరిశ్రమలో లేడీ సూపర్ స్టార్..

తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు విజయశాంతి. ఒకవైపు హీరోయిన్ గా రాణిస్తూ.. మరోవైపు లేడి ఓరియంటెడ్ కథలతో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. దాదాపు 180 సినిమాలకు పైగా నటించారు. 1991లో కర్తవ్యం సినిమాలో నటించిన నటనకు గాను జాతీయ సినిమా ఉత్తమ నటి పురస్కారాన్ని అందుకున్నారు. ఏడుసార్లు దక్షిణాది ఫిలిం ఫేర్ పురస్కారాలను పొందారు. ఆరుసార్లు ఉత్తమ నటి గా అవార్డులు సాధించారు. 2003లో దక్షిణ భారతదేశ ఫిలింఫేర్ లైఫ్ టైం అచీవ్మెంట్ పురస్కారాన్ని పొందారు. నాలుగు సార్లు నంది పురస్కారాలను కూడా అందుకున్నారు.

**రాజకీయాల్లో చెరగని ముద్ర..**

రాజకీయాల్లో కూడా తనదైన ముద్ర చాటుకున్నారు విజయశాంతి. 1998లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. భారతీయ జనతా పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2005లో తల్లి తెలంగాణ పార్టీని ఏర్పాటు చేశారు. కెసిఆర్ తో కుదిరిన ఒప్పందం మేరకు 2009లో తెలంగాణ రాష్ట్ర సమితిలో తన పార్టీని విలీనం చేశారు. 2009లో మొదటిసారిగా మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు. 2013లో కెసిఆర్ తో విభేదాలు ఏర్పడడంతో తెలంగాణ రాష్ట్ర సమితి నుండి సస్పెండ్ కు గురయ్యారు. 2014లో కాంగ్రెస్ పార్టీలో చేరారు విజయశాంతి. మెదక్ అసెంబ్లీ స్థానం నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా ఓడిపోయారు. 2020లో భారతీయ జనతా పార్టీలో చేరారు. 2023లో ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ, ప్లానింగ్ కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ కన్వీనర్ గా నియమితులయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీగా ఉన్నారు విజయశాంతి. ఆమెను క్యాబినెట్ లోకి తీసుకుంటారని ప్రచారం నడిచింది. మంత్రివర్గంలోకి తీసుకుంటామన్న హామీ తోనే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వార్తలు వచ్చాయి. విజయశాంతికి ఉన్న ఇమేజ్ను దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు ఆమె తెలంగాణ ఉద్యమకారుల గురించి శాసనమండలిలో వాయిస్ వినిపించడం చూస్తుంటే మాత్రం.. అందరికీ ఆశ్చర్యం వేస్తోంది. తప్పకుండా ఆమెను మంత్రివర్గంలోకి తీసుకుంటారన్న ప్రచారం క్రమేపి విస్తరిస్తోంది. ఒకరిద్దరు మహిళా మంత్రులను తప్పిస్తారన్న ప్రచారం ఉంది. వారి స్థానంలో విజయశాంతిని క్యాబినెట్లోకి తీసుకోవడం ఖాయమని టాక్ ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# జీవన్ రెడ్డికి బంపర్ ఆఫర్!

(మొదటి పేజీ తరువాయి)

**కేశవరావు స్థానంలో..**

అయితే జీవన్ రెడ్డి భారీ ఆఫర్ తోనే గులాబీ పార్టీలో చేరినట్లు తెలుస్తోంది. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రాజ్యసభకు జీవన్ రెడ్డి.. ఆయన కోడలుకు జగిత్యాల అసెంబ్లీ సీటు ఇచ్చేందుకు కేసిఆర్ తో పాటు కేటీఆర్ అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే అంతకంటే ముందే బీఆర్ఎస్ లో జీవన్ రెడ్డి కి కీలక పదవి కట్టబెట్టనున్నారు. ఆ పార్టీలో అత్యున్నత పదవిగా సెక్రటరీ జనరల్ ట్రీట్ చేస్తారు. ఇతర పార్టీలో ఈ హోదా కనిపించదు. కానీ బీఆర్ఎస్ లో కనిపిస్తుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన సీనియర్ నేత కేశవరావుకు ఈ పదవి ఇచ్చారు. సుదీర్ఘకాలం పాటు ఇదే పదవిలో ఆయన కొనసాగారు. జాతీయ రాజకీయాల్లో పార్టీ తరపున కీలక పాత్ర పోషించారు. అయితే కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పదవి ఖాళీ అయింది. ఇప్పుడు అదే పదవిని జీవన్ రెడ్డిని నియమించనున్నారు. తద్వారా పార్టీ తరపున జాతీయస్థాయిలో గళం వినిపించే అవకాశం కల్పించారు. అంతటితో ఆగకుండా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రాజ్యసభ పదవి ఇవ్వనున్నారు.

**భారీ వ్యూహంతోనే..**

జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో తన కోడలు చరిష్మారెడ్డిని వారసురాలిగా తేవాలని భావిస్తున్నారు జీవన్ రెడ్డి. కానీ ఇంతలోనే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్లో చేరిపోయారు. జీవన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేసిన కాంగ్రెస్ హై కమాండ్ వినలేదు. అందుకే ఆయన గులాబీ పార్టీలో చేరారు. అయితే వచ్చే ఎన్నికల్లో తన కోడలు చరిష్మారెడ్డిని గులాబీ పార్టీ తరపున బరిలో దించనున్నారు. ఇప్పటికే ఆమె క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం అవుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో తనకు ఎదురైన అవమానాలను ప్రతీకరం తీర్చుకోవాలని జీవన్ రెడ్డి భావిస్తున్నారు. తాను రాజ్యసభకు ఎంపిక కావడం జాతీయ రాజకీయాల్లోకి.. తన వారసురాలిగా కోడలిని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు పక్కా వ్యూహంతో అడుగులు వేస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# విజయసాయిరెడ్డి యూ టర్న్?!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారా? ఆయన యూటర్న్ తీసుకున్నారా? జగన్మోహన్ రెడ్డి సైతం మెత్తబడ్డారా? గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. త్వరలో విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని తెగ ప్రచారం నడుస్తోంది.

**లి వైసీపీలో కీలక నేతగా..:** రాజకీయాల్లో ఎవరి అవసరం ఎప్పుడు వస్తుందో చెప్పలేం. ఎవరు శత్రువులో.. ఎవరు మిత్రులో చెప్పలేం కూడా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విజయసాయిరెడ్డి విడదీయరాని బంధం. ఆ పార్టీ కర్త,కర్మ,క్రియ అన్నట్టు ఉండేవారు విజయసాయిరెడ్డి. అటువంటి వ్యక్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడుతారని ఎవరు ఊహించలేదు. ఆ పార్టీని వదులుకుంటారని అస్సలు అంచనా వేయలేరు. అటువంటి విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత జగన్ చుట్టూ ఉన్న కోటరి పేరు చెప్పి బయటకు వెళ్లిపోయారు. వ్యవసాయం చేసుకుంటానని చెప్పారు కానీ.. రాజకీయ ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ఏడాది తిరగక ముందే రాజకీయం చేయాలని ఉంది అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే ఆయనను చేర్చుకునేందుకు ఏ పార్టీ ముందుకు రాలేదు. ప్రస్తుతం పొలిటికల్ జంక్షన్ లో నిలబడ్డారు విజయసాయిరెడ్డి. త్వరలో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని ప్రచారం మొదలైంది.

**పార్టీకి దూరంగా సజ్జల..:** గత కొద్ది రోజులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిణామాలను చూస్తే సజ్జల రామకృష్ణారెడ్డి పెద్దగా కనిపించలేదు. పార్టీ కార్యకలాపాలకు ఆయన దూరంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే జగన్మోహన్ రెడ్డి దూరం పెట్టారా? లేకుంటే ఆయనే దూరం జరిగారా? అన్నది తెలియడం లేదు. అయితే ఇటీవల సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన సూచనలు పెద్దగా వర్కౌట్ కావడం లేదు. ఆయన ఇస్తున్న కంటెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్ మోహన్ రెడ్డిని ఇరకాటంలో పెడుతోంది. ఆపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు సైతం సజ్జల రామకృష్ణారెడ్డి పై వరుస ఫిర్యాదులు చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కోసం కష్టపడిన విజయసాయిరెడ్డిని తెచ్చుకోవడమే మేలని జగన్ సన్నిహితులు సలహా ఇచ్చారట. అందుకే ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా కనిపించడం లేదట.

**ఏకైక ఆప్షన్ గా..:** విజయసాయి రెడ్డికి ఇప్పుడు ఏకైక ఆప్షన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ఆయన బిజెపిలో చేరాలనుకున్నారు. కానీ కూటమి నుంచి బలమైన అభ్యంతరాలు రావడంతో బిజెపి హై కమాండ్ వెనక్కి తగ్గింది. దాదాపు బిజెపిలో దారులన్నీ మూసుకుపోయాయి విజయసాయిరెడ్డికి. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పడేందుకు విజయసాయిరెడ్డి సరికొత్త ఆలోచన చేశారు. అమరావతికి చట్టబద్ధత వేళ వైసీపీ ఇరకాటంలో పడింది. ఈ తరుణంలో విజయసాయిరెడ్డి అమరావతి రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. తొలిసారిగా నేరుగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విమర్శలు చేశారు. దీంతో విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని స్పష్టమవుతోంది. సజ్జల రామకృష్ణారెడ్డి ప్లేస్ ను భర్తీ చేస్తారని కూడా పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో???

# ప్రచార పర్వంలో మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేరళ వెళ్లిపోయారు. అక్కడి ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు. సోమవారం రాత్రి బడ్జెట్ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడటంతో మరి కొందరు నేతలు కూడా కేరళకు తరలివెళ్తున్నారు. ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతున్నా తెలంగాణ నేతలు మాత్రం కేరళపైనే ఎక్కువగా దృష్టిపెట్టినట్టు సమాచారం. ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దించింది. దీంతో అక్కడ జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారం, వ్యవహారం అంతా తెలంగాణ సీఎం కనుసన్నల్లోనే జరుగుతున్నట్టు సమాచారం. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రి అజారుద్దీన్ కేరళ వెళ్తారని విశ్వసనీయంగా తెలిసింది. పోలింగ్‌కు కేవలం 9 రోజులే ఉన్న నేపథ్యంలో తెలంగాణ మంత్రివర్గంలో 60% మంది మంత్రులను కేరళకు తీసుకెళ్తున్నట్టు గాంధీభవన్ వర్గాలు చెప్తున్నాయి

**ఈశాన్య రాష్ట్రాలకు భట్టి, పొన్నం**

ఈశాన్య రాష్ట్రం అసోం, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో కూడా ఎన్నికల వేడి తారస్థాయికి చేరింది. ఇకడ ప్రధానంగా ఎన్డీయే, కాంగ్రెస్ నేతృత్వంలోని కూటముల మధ్య ద్విముఖ పోటీ నెలకొన్నది. అభివృద్ధి, స్థానికత, సంక్షేమ పథకాలే ఎజెండాగా పార్టీలు



ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార, పొన్నం ప్రభాకర్‌ను ఈశాన్య రాష్ట్రాల స్టార్ క్యాంపెయినర్లుగా నియమించారు. ఈ నేపథ్యంలో భట్టి విక్రమార్క ముందుగా సీఎంతో కలిసి కేరళ వెళ్తారని, అక్కడి నుంచి పుదుచ్చేరి వెళ్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. ఇక నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలు అప్పగించారు. అభ్యర్థుల ఎంపిక, టికెట్ల ఖరారు వంటి కీలక బాధ్యతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చూసుకుంటారని ఏఐసీసీ ప్రతినిధులు చెప్పారు. దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులో ఈసారి రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా ఉన్నట్టు సమాచారం. ప్రముఖ సినీ నటుడు విజయ్ రాజకీయ అరంగేట్రం చేయడంతో సంప్రదాయ పార్టీలైన ఎండీకే, ఏఐఏడీఎంకేకు గట్టి పోటీ ఎదురవుతున్నదనే అంచనాలున్నాయి. ఈనేపథ్యంలో ఎన్నికల అనంతరం ప్రభుత్వ ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ కీలక భూమిక పోషించే విధంగా ఏఐసీసీ ప్రయత్నాలు చేస్తున్నదని తెలిసింది



# నక్సలిజానికి అంతం ఉందా?!

(మొదటి పేజీ తరువాయి)

నక్సలిజం అంతమైందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. మార్చి 31 డెడ్ లైన్ పెట్టుకున్న ఆయన తన లక్ష్యం పూర్తి చేసినట్లుగా ప్రకటించారు. అయితే దీనిని ఒక చారిత్రక పరిణామం గా చెప్పుకోవచ్చు. దశాబ్దాల పాటు ఎర్రని జెండా నీడన సాగిన సాయుధ పోరాటం వేలాదిమంది ప్రాణాలను బలిగొని రక్తపాతం సాగించింది. అటువంటి ఉద్యమానికి ఇప్పుడు బ్రేక్ పడింది. అయితే అంతమయ్యింది నక్సలైట్లు మాత్రమే.. నక్సలిజం మాత్రం ఎన్నటికీ సజీవం.. ఇది ఒకరు చెప్పిన మాట కాదు. చరిత్ర చెప్పిన మాట.

**దశాబ్దాల చరిత్ర**

భారతదేశంలో నక్సలిజానికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఒకప్పుడు దేశంలోని 10 రాష్ట్రాలకు పైగా గజ గజ లాడించిన నక్సల్స్ ఇప్పుడు కేవలం కొన్ని జిల్లాలకు మాత్రమే పరిమితం అయ్యారు. గణపతి వంటి అగ్రశ్రేణి నాయకులు రికార్డుల్లో ఉన్నారు. కానీ వృద్ధాప్యంలో ఉన్నారు. అడవుల్లో తిరిగేందుకు, దాడులు చేసేందుకు అవసరమైన శారీరక శక్తి వారిలో సన్నగిల్లింది. ప్రాణాలను కాపాడుకోవడానికి దాక్కోవడమే ఇప్పుడు సవాల్ గా మారింది వారికి. కొత్తగా నియామకాలు లేకపోవడం, టెక్నాలజీ పెరగడం, నిఘా వ్యవస్థలు పటిష్టం కావడంతో.. నక్సలిజం రాను రాను తగ్గుతూ వచ్చింది. తుపాకీ గొట్టం ద్వారా అధికారం వస్తుందని మొండి వాదన ఆచరణలో సాధ్యం కాలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే అమిత్ షా చేసిన ప్రకటన భౌతిక విజయానికి సంకేతం.

**సాయుధ విప్లవం..**

సాయుధ విప్లవం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకొని పీడిత, బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలవాలన్నది ఒక లక్ష్యం. రాజ్యపాలన కూలదోసి అధికారాన్ని చేతికించుకోవాలని నక్సలైట్ల ప్రాథమిక సిద్ధాంతం కాలగర్భంలో కలిసిపోయింది. ప్రజాస్వామ్యం పరిడవిల్లుతున్న మనదేశంలో.. సాయుధ పోరాటానికి ప్రజా మద్దతు మాత్రం లేకుండా పోవడం గమనార్హం. అభివృద్ధి ఫలాలు మారుమూల ప్రాంతాలకు చేరుతుండడం, రహదారులు, విద్యుత్, ఇంటర్నెట్ వంటివి అడవి బిడ్డలకు చేరడం సాయుధ పోరాటం తన ఉనికిని కోల్పోయింది. హింసా మార్గం ద్వారా మార్పును ఆశించడం ఇక ఎంత మాత్రం సాధ్యం కాదు అని నేటి తరానికి తెలిసింది. అందుకే ఉద్యమం వైపు వెళ్లేవారు తక్కువ అయ్యారు.

**సామాజిక అన్యాయం నుంచి..**

ప్రస్తుతం అంతమైంది నక్సలైట్లా? నక్సలిజమా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. నక్సల్స్ సిద్ధాంతం పుట్టడానికి ప్రధాన కారణం సామాజిక అన్యాయం. నిస్సహాయుల కోసం అండగా ఉండాలి. పీడిత వర్గాలకు న్యాయం జరగాలి. అడవి, నీరు, భూమిపై స్థానికులకే హక్కు ఉండాలనే భావజాలం ఎప్పటికీ సజీవమే. నక్సలిజం ప్రారంభంలో ఉన్న ఈ మూల సిద్ధాంతాలు నేరం కాదు. ఆకలి ఉన్నంతకాలం, అన్యాయం జరుగుతున్నంత కాలం.. ఎక్కడో ఒక చోట గొంతుకలు లేస్తూనే ఉంటాయి. అయితే అవి తుపాకీ గొట్టాన్ని ఎంచుకోవడం లేదు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా వ్యక్తమవుతున్నాయి. నక్సలిజం తన రూపాన్ని మార్చుకుంది. అడవి నుంచి ఇప్పుడు అహింసాయుత ఆందోళనలవైపు వెళ్ళింది. చట్టపరమైన పోరాటాలు, పౌర సమాజ ఉద్యమాలు, రాజ్యాంగం ఇచ్చిన వాక్ స్వాతంత్రం ద్వారా ప్రజలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారు. ఇది నిజంగా శుభపరిణామం. అయితే ఒక్కటి మాత్రం వాస్తవం. సాయుధ నక్సలిజాన్ని తుదముట్టించారు. కానీ ఆ సిద్ధాంతం వెనుక ఉన్న మూల కారణాలను కూడా పరిష్కరిస్తేనే నిజమైన విజయం దక్కుతుంది.

# మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సంప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలుచేయాలి

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామం మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. తుక్కాపురం గ్రామంలో ఐకెపి సెంటర్లో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సహకార సంఘాల ఐకెపి కేంద్రాలు ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధాన్యాన్యం రాసులను పరిశీలించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట చేతికి వచ్చి వరి కోతలు ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో కాలయాపన చేస్తున్నాదని రైతులు ప్రైవేటు వ్యాపారుల చేతిలో నష్టపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవనగంటి సోమయ్య,సురేందర్ రెడ్డి,ఏపూరి మధు,శ్రీశైలం,ఎం కాంతి కుమార్, నరేష్,అచ్చయ్య,ఏపూరి బుగ్గ రాములు,మారుపాక అంజయ్య, మారుపాక నాగమ్మ,మారుపాక పద్మ,ఎస్సార్ నరసింహ చారి, మారుపాక కిష్టయ్య,సంఘపాక దేవదాస్,పి వెంకటేశ్వర్లు, సత్తయ్య,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై అసలు స్పష్టత లేదని విమర్శించారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఎంపీ లావు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్‌లో ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు ఇస్తే రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడ ఇలా జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ అప్పలనాయుడు వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇది చెంపపెట్టు అన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు. అమరావతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడి దార్శనికత అందరికీ తెలుసునన్నారు. అమరావతి కోసం ప్రాణత్యాగం చేసిన రైతులకు ఈ సందర్భంగా పాదాభివందనం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంపి అప్పలనాయుడు చెప్పారు.

# యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలి

**పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి**

**శ్రీ అయ్యప్ప ఫోటో స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే**



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: సమాజంలోని యువత చెడు దారిన పోకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని కోడంగల్ చౌరస్తా దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప ఫోటో స్టూడియోను నాయకులతో కలిసి మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలంటే స్వయం ఉపాధిని పెంచుకొని ముందుకు పోవాలని, స్వయం ఉపాధి మార్గంలో యువకులు ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభించిన అయ్యప్ప ఫోటో స్టూడియో మంచి విజయాన్ని సాధించాలని, ఫోటో స్టూడియో నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి అయూబ్, తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4

బుధవారం

1-4-2026

## మార్జిన్ కోసం చికెన్ దుకాణదారుల ఆందోళన

### నేటి నుంచి బంద్ పాటిస్తామని ప్రకటన

హైదరాబాద్,మార్చి31: తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు.కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

### తక్షణమే సమస్య పరిష్కరించండి

### కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ

హైదరాబాద్,మార్చి31 : హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

### రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా

హైదరాబాద్,మార్చి31:భాగ్యనగరంలో ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందిస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియా , అక్రమ కట్టడాల నుంచి కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటోంది. రాజేంద్రనగర్ పరిధిలోని మంచిరేవుల నాగిరెడ్డి కుంట చెరువు వద్ద రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న భారీ అక్రమాలను హైడ్రా అడ్డుకుంది. చెరువు ఉనికిని మాయం చేసేందుకు చుట్టూ టిన్ షీట్లు కప్పి లోపల కబ్జా చేసే ప్రయత్నాన్ని అధికారులు భగ్నం చేశారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఇది ప్రభుత్వానికి చెందిన చెరువు స్థలం అని తెలియజేస్తూ హైడ్రా బోర్డులను ప్రతిష్టించారు. ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణమవుతున్న గండిమైసమ్మ–మియాపూర్ ప్రధాన రహదారిపై హైడ్రా కీలక చర్యలు తీసుకుంది. 150 ఫీట్ల వెడల్పు ఉండాల్సిన ఈ రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన 10 షాపులను అధికారులు కూల్చివేశారు. ఈ ఆక్రమణల వల్ల వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. అయితే, ఈ కూల్చివేతలు ఆకస్మికంగా కాకుండా, రెండు నెలల ముందే నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారమే నిర్వహించినట్లు హైడ్రా వెల్లడించింది. దీనితో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి లభించింది.ఘటకేసర్ పరిధిలోని అవుషాపూర్‌లో 1440 గజాల విలువైన పార్కు స్థలాన్ని హైడ్రా రక్షించింది. ఒక లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు అక్రమార్కులు ప్లాట్లుగా మార్చి అమ్మేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న హైడ్రా బృందం వెంటనే రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించింది. ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి, ఇది ప్రభుత్వ పార్కు స్థలమని బోర్డులు ఏర్పాటు చేసింది.

## జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు

### అభినందనలు తెలిపిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,మార్చి31 :ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచింది. వరుసగా రెండో ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ జాతీయ పురస్కారాలకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు.. ఈ విజయాలు గ్రామీణాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించిన పంచాయతీగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాలెం జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం విశేషమని పవన్ అన్నారు. అదేవిధంగా సుపరిపాలన విభాగంలో విశాఖపట్నం జిల్లా శృంగవరం గ్రామ పంచాయతీ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని తెలిపారు.

## జ్ఞానం శక్తి అయితే, లైబ్రేరియన్లు ఎందుకు నిర్లక్ష్యం చేయబడ్డారు?

గ్రంథాలయాలు జ్ఞానానికి వెన్నెముక. అవి చరిత్రను సంరక్షిస్తాయి, సమాచారానికి ప్రాప్యతను కల్పిస్తాయి మరియు నేర్చుకోవడానికి, అభివృద్ధి చెందడానికి, ఆవిష్కరణలు చేయడానికి ప్రజలకు సాధనాలను అందిస్తాయి. కానీ ఈ సంస్థల గుండె వద్ద ఉన్న నిపుణులు, గ్రంథపాలకులు (లైబ్రేరియన్లు), సమాచార సంపన్న సమాజాలను రూపొందించడంలో వారు పోషించే కీలక పాత్ర ఉన్నప్పటికీ, తరచుగా నిర్లక్ష్యం చేయబడుతున్నారు, తక్కువ అంచనా వేయబడుతున్నారు. “జ్ఞానమే సర్వస్వం” అని చెప్పుకునే మన సమాజం, ఆ జ్ఞానాన్ని అందించే గ్రంథపాలకులను మాత్రం ఎందుకు మరచిఎతుంది?

**లైబ్రేరియన్ల నిశ్శబ్ద ప్రభావం: కనిపించని యోధులు**

గ్రంథపాలకులు పుస్తకాలను నిర్వహించడం లేదా రికార్డులను భద్రపరచడం మాత్రమే చేయరు. వారు విద్యార్థులను పరిశోధనలో మార్గనిర్దేశం చేస్తారు. సంక్లిష్ట సమాచార వ్యవస్థలను నావిగేట్ చేయడంలో కమ్యూనిటీలకు సహాయపడతారు, అక్షరాస్యత మరియు విమర్శనాత్మక ఆలోచనను పెంపొందిస్తారు. నేటి డిజిటల్ యుగంలో వారి పాత్ర మరింత కీలకంగా మారింది.

“లైబ్రేరియన్లు విద్యా భాగస్వాములు”లి అని చీజజు=ౡ జర్నల్‌లో ప్రచురితమైన ఒక వ్యాసం వివరిస్తుంది. వారు సమాచార మరియు డిజిటల్ అక్షరాస్యతను బోధిస్తారు, విచారణ–ఆధారిత అభ్యాసాన్ని ప్రోత్సహిస్తారు, బోధన మరియు అభ్యాసం కోసం సాంకేతికతను ఉపయోగించడంలో సహాయపడతారు, చదివే అలవాటును మరియు జీవితకాల అభ్యాసాన్ని పెంపొందిస్తారు. పాఠ్యాంశాల అభివృద్ధిలో వారు కళాశాల నిర్వాహకులు మరియు అధ్యాపకులతో సహకరిస్తారు. ప్రతి విజయవంతమైన విద్యార్థి, పరిశోధకుడు లేదా ప్రొఫెషనల్ తమ సాధనలో కొంత భాగాన్ని గ్రంథపాలకుల మార్గదర్శకత్వానికి రుణపడి ఉంటారు. కానీ వారి సహకారాలు తరచుగా కనిపించవు. “జ్ఞానాన్ని పొందడం ఒక కళ, దానిని అందించడం మరో కళ”లి – ఈ రెండో కళను ప్రదర్శించేవారే గ్రంథపాలకులు, కానీ వారి కళకు సరైన గుర్తింపు దొరకడం లేదు. “జ్ఞానానికి విలువ లేని సమాజంలో, జ్ఞాన సంరక్షకులకు విలువ ఉండదు”లి అనే నానుడి ఇక్కడ నిజమవుతుంది. లైబ్రేరియన్లు పుస్తకాలు మరియు అభ్యాసం పట్ల ప్రేమతో పనిచేస్తారని ఒక సాధారణ కథనం ఉంది. అభిరుచి ప్రశంసనీయమే అయినప్పటికీ, అధ్యాపకులతో సమానంగా జీతం ఉన్నప్పటికీ అధికారిక హోదా మాత్రం కరువైంది.



ఇప్పటికీ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో గ్రంథ పాలకులను లైబ్రేరియన్లు గానే పరిగణిస్తున్నారు. కానీ, అధ్యాపకులతో సమానంగా అర్హత ఉన్నప్పటికీ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా ఇప్పటికీ గ్రంథ పాలకులకు అధికారిక హోదా ఉన్నత విద్యాశాఖ ఇంతవరకు ఇవ్వలేదు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఇంకా కూడా కొంతమంది ప్రిన్సిపాల్స్ గ్రంథ పాలకులను నాన్ టీచింగ్ సిబ్బందితో సమానంగా చూస్తున్నారు. దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాలలో గ్రంథపాలకులను టీచింగ్ సిబ్బంది అనే కాకుండా, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా అధికారిక హోదా ఉంది.

**ఆధునిక లైబ్రేరియన్లు: AI యుగంలో కొత్త సవాళ్లు**

“సాంకేతికత మారవచ్చు, కానీ మానవ మార్గదర్శకత్వం యొక్క అవసరం ఎప్పటికీ మారదు”లి – ఈ మాటను AI యుగంలో లైబ్రేరియన్లు నిరూపిస్తున్నారు. వారు ఇప్పుడు డిజిటల్ రిసోర్స్‌ల నిర్వాహకులు, డేటా అనలిస్టులు, ఇన్ఫర్మేషన్ ఆర్కిటెక్ట్‌లుగా మారుతున్నారు.

వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్యా సంస్థల బలోపేతం, ఉన్నత విద్య అంతర్జాతీయీకరణ, విద్యార్థులకు నిర్దిష్ట నైపుణ్యాలు మరియు విలువలు, పరిశోధకులు మరియు ఉపాధ్యాయులకు ప్రేరణ, ఉన్నత విద్యలో సమానత్వం మరియు సమగ్రత వంటి 21వ శతాబ్దపు సవాళ్లను లైబ్రరీలు సమర్థవంతంగా ఎదుర్కోగలవు .

**చర్య లేకుండా గౌరవం: ఖాళీ ప్రశంసల విషాదం**

లైబ్రేరియన్లను ప్రత్యేక కార్యక్రమాల సమయంలో గుర్తించవచ్చు, ప్రసంగాలలో ప్రస్తావించవచ్చు, మీడియాలో ప్రశంసించవచ్చు. కానీ ఈ సంజ్ఞలు వారి పని పరిస్థితులను లేదా వృత్తిపరమైన స్థితిని మెరుగుపరచడంలో పెద్దగా సహాయపడవు. ఆచరణాత్మక మద్దతు లేకుండా గుర్తింపు, శిక్షణ అవకాశాలు, కెరీర్ వృద్ధి – ఖాళీగా ఉంటుంది మరియు వారి నిజమైన విలువను ప్రతిబింబించడంలో విఫలమవుతుంది.

### ముందుకు సాగే దారి: పరిష్కార మార్గాలు

లైబ్రేరియన్ల సమస్యలకు పరిష్కారాలు అనేకం ఉన్నాయి, కానీ వాటిని అమలు చేయడానికి రాజకీయ సంకల్పం అవసరం. జ్ఞానం నిజంగా శక్తి అయితే, లైబ్రేరియన్లు అదృశ్యంగా ఉండకూడదు. వారిని గౌరవించాలి, సాధికారత కల్పించాలి, అభ్యాసం మరియు మేధో వృద్ధికి రూపశిల్పులుగా జరుపుకోవాలి. “ఒక సమాజం యొక్క నాగరికతను దాని లైబ్రరీలు మరియు లైబ్రేరియన్ల పట్ల చూపించే గౌరవంతో కొలవవచ్చు”లి – ఈ మాటను మనం ఎప్పటికీ మరచిపోకూడదు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసే గ్రంథపాలకులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అధికార హోదా ఇవ్వాలని కోరుతున్నారు. లైబ్రేరియన్ల పట్ల మన నిర్లక్ష్యం, మన స్వంత భవిష్యత్తు పట్ల మనం చూపించే నిర్లక్ష్యం. ఎందుకంటే వారు లేని సమాజం, గతం లేని వ్యక్తి లాంటిది – దారి తెలియని అంధకారంలో సంచరించేవాడు. ఆ అంధకారం నుండి బయటపడాలంటే, జ్ఞాన సంరక్షకులకు న్యాయం చేయాల్సిందే.

డాక్టర్ సుంకరి రాజారామ్

సెల్:77999102222లి

## కాలుష్య కోరల్లో కమనీయ ధరణి

మానవ నాగరికత అపారమైన సాంకేతిక ప్రగతిని సాధించింది. అంతరిక్షంలోకి రాకెట్లను పంపాం, అరచేతిలో ప్రపంచాన్ని చూస్తున్నాం. కానీ, ఈ అభివృద్ధి ప్రయాణంలో మనం ఒక ప్రాథమిక సత్యాన్ని మర్చిపోయాం.ప్రకృతి లేనిదే మనిషి లేడు. మన విలాసవంతమైన జీవనశైలి, అదుపులేని పారిశ్రామికీకరణ మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని శరవేగంగా క్షీణింపజేస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ అనేది ఇప్పుడు కేవలం మేధావుల చర్చా వేదికలకో, పాఠ్యపుస్తకాలకో పరిమితం కాకూడదు; అది మన ప్రతి శ్వాసకు, మన మనుగడకు సంబంధించిన అత్యవసర సమస్య.

**వాయు కాలుష్యం: మనం పీల్చుతున్నది గాలి కాదు, విషం:**

నేడు మన నగరాలు గ్యాస్ ఛాంబర్లుగా మారుతున్నాయి. ఉదయాన్నే కిటికీ తెరిస్తే స్వచ్ఛమైన గాలికి బదులు వాహనాల పొగ, దుమ్ము మనల్ని ఆహ్వానిస్తున్నాయి. పారిశ్రామిక ప్రాంతాల నుండి వెలువడే సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి రసాయనాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔను) నివేదికల ప్రకారం, ప్రతి పది మందిలో తొమ్మిది మంది కలుషిత గాలినే పీలుస్తున్నారు.భారతదేశ రాజధాని ఢిల్లీ వంటి నగరాల్లో శీతాకాలంలో గాలి నాణ్యత సూచీ (ూు×) ప్రమాదకర స్థాయిని దాటిపోతోంది. ఇది కేవలం దగ్గు, జలుబుతో ఆగిపోవడం లేదు, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఆస్తమా, మరియు గుండెపోటు వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తోంది. పసిపిల్లల ఊపిరితిత్తులు ఎదగకముందే ఈ విషపూరిత గాలి వల్ల దెబ్బతింటున్నాయి. మనం అభివృద్ధి అనుకుంటున్న ఈ వాహనాల రద్దీ, ఫ్యాక్టరీల హోరు నిజానికి మన ఆయుష్షును హరిస్తున్నాయి.

నీటి కాలుష్యం: ప్రాణాధార నదుల మరణశాసనం:

నీరు లేనిదే జీవం లేదు అనేది జగమెరిగిన సత్యం. కానీ, మనం మన నదులను చెత్త కుండీలుగా మార్చేశాం. పారిశ్రామిక వ్యర్థాలు ఎటువంటి శుద్ధి లేకుండా నేరుగా నదుల్లోకి వదలడం వల్ల గంగా, యమునా, కృష్ణా, గోదావరి వంటి జీవనదులు ఈరోజు మురికి కాలువలను తలపిస్తున్నాయి. రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకం వల్ల భూగర్భ జలాలు కూడా విషతుల్యమవుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కోట్లాది మంది సురక్షితమైన తాగునీరు లేక అల్లాడుతున్నారు. కలుషిత నీటి వల్ల వచ్చే కలరా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ఏటా వేల సంఖ్యలో ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. సముద్రాల్లోకి చేరుతున్న వ్యర్థాల వల్ల సముద్ర జీవరాశి అంతరించిపోతోంది. నీటిని వృథా చేయడం, కలుషితం చేయడం అంటే భవిష్యత్తు తరాల గొంతు కోయడమే.

అటవీ నిర్మూలన మరియు మట్టి క్షయం

అడవులు భూమికి ఊపిరితిత్తులు వంటివి. కానీ, కాంక్రీటు జంగిల్స్ నిర్మించే క్రమంలో మనం పచ్చని అడవులను నరికివేస్తున్నాం. వ్యవసాయ విస్తరణ, మైనింగ్, మరియు రహదారుల నిర్మాణం కోసం అడవులను ధ్వంసం చేయడం వల్ల జీవవైవిధ్యం దెబ్బతింటోంది. వన్యప్రాణులు తమ నివాసాలను కోల్పోయి ఊళ్ల మీద పడుతున్నాయి. ఏనుగులు, పులులు జనావాసాల్లోకి రావడం వెనుక ఉన్న అసలు కారణం మనం వాటి ఇళ్లను లాక్కోవడమే.

మరోవైపు, అడవులు లేకపోవడం వల్ల భూమి కోతకు గురవుతోంది. సారవంతమైన మట్టి కొట్టుకుపోయి భూమి బంజరుగా మారుతోంది. రసాయనాల మితిమీరిన వాడకం వల్ల మట్టిలో ఉండే సూక్ష్మజీవులు



నశించి, భూమి తన సహజ శక్తిని కోల్పోతోంది. ఇది దీర్ఘకాలంలో ఆహార భద్రతకు పెద్ద ముప్పుగా పరిణమించనుంది.

ప్లాస్టిక్ మహమ్మారి: భూమికి పట్టిన క్యాన్సర్:

ప్లాస్టిక్ అనేది మానవుడు సృష్టించిన ఒక శాపం. మనం వాడి పారేసే ఒక్క ప్లాస్టిక్ కవర్ లేదా సీసా కుళ్లిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుంది. ఈ రోజు భూమి మీద ప్లాస్టిక్ లేని చోటు లేదు. పర్వత శిఖరాల నుండి సముద్ర గర్భం వరకు ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. ప్లాస్టిక్ కవర్లను ఆహారంగా భావించి పశువులు చనిపోతున్నాయి. మైక్రో–ప్లాస్టిక్స్ మనం తినే ఆహారంలోకి, తాగే నీటిలోకి ప్రవేశించాయి. ఇది హార్మోన్ల అసమతుల్యతకు, సంతానలేమికి కారణమవుతోందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

**గ్లోబల్ వార్మింగ్: వేడెక్కుతున్న భూగోళం:**

పర్యావరణ నిర్లక్ష్యం వల్ల ఎదురవుతున్న అతిపెద్ద విపత్తు గ్లోబల్ వార్మింగ్. గ్రీన్ హౌస్ వాయువుల ప్రభావంతో భూమి ఉష్ణోగ్రత క్రమంగా పెరుగుతోంది. దీనివల్ల ధృవ ప్రాంతాల్లోని మంచు కరుగుతోంది, ఫలితంగా సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి. రాబోయే కాలంలో ముంబై, న్యూయార్క్ వంటి తీర ప్రాంత నగరాలు మునిగిపోయే ప్రమాదం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. వాతావరణంలో అకస్మాత్తుగా వస్తున్న మార్పులు అంటే అకాల వర్షాలు, అతివృష్టి, అనావృష్టి అన్నీ ఈ గ్లోబల్ వార్మింగ్ ఫలితాలే. రైతులు దీనివల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.

**పరిష్కార మార్గాలు: మనమేం చేయాలి?:**

సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ, మార్పు మన నుండే మొదలవ్వాలి. పరిష్కారం కోసం మనం ఈ క్రింది చర్యలు తీసుకోవాలి.బొగ్గు, పెట్రోల్ వంటి శిలాజ ఇంధనాల వాడకం తగ్గించి, సౌర శక్తి (ౌాశీశ్రీఖతీ), పవన శక్తి (ఔఱఅం) వైపు మళ్లాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా విస్మరించాలి. బట్ట సంచులను, స్టీలు పాత్రలను వాడటం అలవాటు చేసుకోవాలి. 'ఇంటికో చెట్టు – ఊరికో వనం' అనే నినాదాన్ని నిజం చేయాలి. ప్రతి శుభకార్యానికి ఒక మొక్కను నాటడం ఆచారంగా మార్చుకోవాలి. వర్షపు నీటిని సంరక్షించాలి. ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి. నదులను కలుషితం కాకుండా చూడాలి. సొంత వాహనాల వాడకం తగ్గించి, బస్సులు, మెట్రో వంటి ప్రజా రవాణాను వాడటం వల్ల వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు.ఇంట్లోనే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయాలి. రీసైక్లింగ్ (Recycling) పద్ధతులను ప్రోత్సహించాలి.

**ప్రభుత్వాలు మరియు మీడియా బాధ్యత:**

ప్రభుత్వాలు పర్యావరణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. అడవులను నరికే వారిపై, నదుల్లో వ్యర్థాలను వదిలే ఫ్యాక్టరీలపై భారీ జరిమానాలు విధించాలి. అలాగే, మీడియా పర్యావరణ స్పృహను పెంపొందించే కథనాలను ప్రసారం చేయాలి. పాఠశాల స్థాయి నుండే పర్యావరణ విద్యను ఒక విధిగా మార్చాలి. ప్రకృతి మనిషి అవసరాలను తీర్చగలదు కానీ, మనిషి అత్యాశను కాదు. మనం ఈ భూమిని మన పూర్వీకుల నుండి వారసత్వంగా పొందలేదు, మన పిల్లల నుండి అప్పుగా తీసుకున్నాం. కాబట్టి దానిని క్షేమంగా వారికి అప్పగించాల్సిన బాధ్యత మనపై ఉంది.పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం వనరులను కాపాడటం మాత్రమే కాదు, మానవజాతి భవిష్యత్తును కాపాడటం. ప్రకృతిని ప్రేమిద్దాం, పర్యావరణాన్ని రక్షిద్దాం. రేపటి తరం శ్వాసించే గాలిలో స్వచ్ఛత ఉండాలి అంటే, ఈ రోజు మనం పర్యావరణ సైనికులుగా మారాలి. ప్రకృతిని మనం రక్షిస్తే, ఆ ప్రకృతి మనల్ని రక్షి

డా .సూర్యదేవర రామకృష్ణ ,

9490754169

క్రైమ్ మిర్రర్
తెలంగాణ జిల్లాలు
బుధవారం 1-4-2026 5

# కూకట్‌పల్లి రాందేవ్ రావు ఆస్పత్రిలో దారుణం

- మహిళా వాష్‌రూమ్ ఫ్లష్ ట్యాంకులో నవజాత శిశువు మృతదేహం లభ్యం
- శుభ్రం చేయడానికి వెళ్లిన ఆయాకు కనిపించిన మగ శిశువు మృతదేహం
- ప్రసవం అనంతరం శిశువును ఫ్లష్ ట్యాంకులో పడేసిన గుర్తుతెలియని మహిళ
- ఘటనా స్థలానికి చేరుకున్న కుకట్‌పల్లి పోలీసులు
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితురాలి కోసం గాలిస్తున్న పోలీసులు



**కూకట్ పల్లి, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి రాందేవ్ రావు ఆస్పత్రిలో మహిళా వాష్‌రూమ్ ఫ్లష్ ట్యాంకులో నవజాత శిశువు మృతదేహం లభ్యం ఆయన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నరసమ్మ అనే ఆయామ్మ రామ్‌దేవ్ రావు ఆసుపత్రిలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఓపీడీ మహిళల వాష్‌రూమ్‌లోని ఫ్లష్ ట్యాంక్‌లో ఒక నవజాత మగ శిశువు మృతదేహాన్ని కనుగొన్నారు. ఈ సమాచారం అందిన వెంటనే, ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు తెలియజేశారు. పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, ఇండియన్ టాయిలెట్ ఫ్లష్ ట్యాంక్‌లో నవజాత మగ శిశువు మృతదేహాన్ని కనుగొన్నారు. గుర్తు తెలియని మహిళ ఈ మగ శిశువుకు జన్మనిచ్చి, జననాన్ని దాచిపెట్టి, శిశువును వదిలివేసిందని అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం పరీక్ష కోసం తరలించారు. గుర్తు తెలియని మహిళను గుర్తించి, మరణానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకోవడానికి సి సి టీవీ ఫోటోల ద్వారా నిందితురాల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## పరిగి పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం పర్యటనలోని టీచర్ కాలనీలో నిర్మించిన మరో నూతన గృహాన్ని ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. సందర్భంగా లబ్ధిదారులు తమ సొంత ఇంటి కలనే నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే టిఆర్ఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత వెంకటేష్, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి అయూబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రగడ్డ పల్లి గోపాల్ రెడ్డి దారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం పర్యటనలోని టీచర్ కాలనీలో నిర్మించిన మరో నూతన గృహాన్ని ప్రారంభించి లబ్ధిదారులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. సందర్భంగా లబ్ధిదారులు తమ సొంత ఇంటి కలనే నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే టిఆర్ఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత వెంకటేష్, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి అయూబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రగడ్డ పల్లి గోపాల్ రెడ్డి దారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వెండి గణపతి విగ్రహం,50 కిలోల ఇత్తడి గంట బహుకరణ





క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని బండవెలికిచర్ల గ్రామ శివారులో వెలిసిన శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి షాద్నగర్ కు చెందిన భక్తులైన శ్రీమతి శాలిని అమర్నాథ్ దంపతులు సుమారు 95 తులములతో వెండి తొడుగు తొడిగిన గణపతి విగ్రహాన్ని,అలాగే కుల్కచర్ల మండలం అంతారం గ్రామానికి చెందిన బాసుపల్లి శాంతి రెడ్డి దంపతులు స్వామి వారి గుడికి సుమారు 50 కిలోల ఇత్తడి గంటను మంగళవారం బహూకరించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పాండు శర్మచే ప్రత్యేక పూజలు చేయించి వారి యొక్క భక్తిని చాటుకున్నారు.

# పేద ప్రజలకు అండగా సీఎం సహాయనిధి

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

### 1.16 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: సీఎం సహాయనిధి పేదలకు ప్రజలకు అండగా ఉంటుందని పరిగి నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ పి రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పరిగి పూడూర్ దోమ కుల్కచర్ల చౌడాపూర్ మండలాలకు చెందిన ప్రజలు వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న 356 మంది లబ్ధిదారులకు ఒక కోటి 16 లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజాప్రతినిధులు కలిసి మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తుందని కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న పేద ప్రజలు వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పరిగి మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంత్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి పట్టణం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి

### పరిగి మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: పరిగి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని,అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్క అధికారి పని చేయాలని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ పరిగి మున్సిపాలిటీ లోని అన్ని వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలో మౌలిక వసతులు రహదారులు డ్రైనేజ్ తాగునీరు వంటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తామని వారు తెలిపారు. ప్రతి వార్డుకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పని చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల. రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా రామచందర్



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 31:** యాదాద్రి భువనగిరి జిల్లా బారు అసోసియేషన్ కు జరిగిన ఎన్నికలలో మోటాకొండూర్ మండలం చందేపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది,మల్లెల రామచందర్ జిల్లా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైన రామచందర్ ని మండలం, గ్రామ ప్రజలతోపాటు, స్నేహితులు, న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

# పాలకులు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించడం సరికాదు

### జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి : టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**హైదరాబాద్( క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు చట్టాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయకపోవడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాలు చేయడం, అందులో ముఖ్యంగా తల్లిదండ్రుల రక్షణ, న్యాయవాదుల రక్షణ వంటి చట్టాలు చేయడం అభినందనీయమని, అయితే చాలా కాలంగా తాము అడుగుతున్న జర్నలిస్టుల రక్షణ చట్టం చేయకుండా విస్మరించడం, జర్నలిస్టుల పట్ల తీవ్ర వివక్ష చూపడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం తమ అనుబంధ యూనియన్ అయిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) చాలా కాలంగా పోరాడుతుందని, అదే విధంగా రాష్ట్రస్థాయిలో ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ఇప్పటికే చత్తీస్ ఘడ్ లో జర్నలిస్టుల రక్షణకు చట్టం చేశారని, అదేవిధంగా మహారాష్ట్రలో ఇలాంటి చట్టం వచ్చిందని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో జర్నలిస్టుల రక్షణ కోసం ఇలాంటి చట్టాలు తీసుకురావడాని అధ్యయన కమిటీలు వేశారని, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందని, జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగిపోతున్నాయని, తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలకంటే ఎక్కువ పోరాడిన జర్నలిస్టులను గత ప్రభుత్వం తీవ్ర వివక్షతో విస్మరించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం అవలంభించి వైఖరినే అవలంభిస్తున్నదని, మొన్నటి రాష్ట్ర బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూపాయి కేటాయింపులు లేవు, ఇండ్ల స్థలాల్లేవు, పెన్షన్ లేదు, పత్రికలకు రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ లేవు, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య కార్డులు లేవని, జర్నలిస్టులను వారి కుటుంబాలను పాలకులు పూర్తిగా విస్మరించడం సరైంది కాదని, ఇది ప్రభుత్వానికే మంచిది కాదని, జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వ వైఖరి పట్ల ఇతర ప్రధాన జర్నలిస్టు సంఘాలు కిమ్మనకపోవడం విచారకరమని, గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీలను అమలు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### బోయ లింగస్వామి మాదిగ



**చౌటుప్పల్,మార్చి 31, క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు 250 గజాలు చొప్పున ఇంటి స్థలం ఇవ్వటంతో పాటు, ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు.అలాగే పెన్షన్లు కూడా ఇస్తామన్న హామిని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు బోయ లింగస్వామి మాదిగ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పథకాలలో కూడా రాయితీలు కల్పించాలని కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో అనేక కేసులు, లాఠీ దెబ్బలు, జైళ్లను సైతం అనుభవించి ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా చాలా నష్టపోయామని అన్నారు. అలాగే గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు చాలా అన్యాయం జరిగిందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడం సంతోషించదగ్గ విషయం అని, అలాగే ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకొని ఉద్యమకారులను ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

# హైడ్రోపోనిక్ గంజా తరలింపు కేసులో ఇద్దరు ప్రయాణికులు అదుపులో..

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** శంషాబాద్ విమానాశ్రయంలో మార్చి 29 రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో బ్యాంకాక్ నుండి ఎఫ్‌డీ-118 విమానంలో వచ్చిన ఇద్దరు భారతీయ ప్రయాణికులను కస్టమ్స్ ఎయిర్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎ ఐ యూ) అధికారులు అనుమా నాస్పదంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. శేఖ్ మొయిన్ (పాస్‌పోర్ట్ నెం: ఎ ఎఫ్ 078261), ఇద్రిషి ఖుర్షీద్ జున్పేర్ అహ్మద్ (పాస్‌పోర్ట్ నెం: ఎక్స్ 4019389) అనే ఈ ఇద్దరిని డీఆర్ఐ, హెచ్‌జెడ్‌యూ బృందాల సహకారంతో విచారణకు తరలించారు.వారి చెక్-ఇన్ లగేజీని సోదా చేయగా సుమారు 25.4 కిలోల హైడ్రోపోనిక్ గంజాను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పంచనామా నిర్వహించి డీఆర్ఐ అధికారులు కేసు నమోదు చేశారు.స్వాధీనం చేసిన మాదక ద్రవ్యంతో పాటు ఇద్దరు ప్రయాణికులను మరింత విచారణ కోసం మార్చి 30 మధ్యాహ్నం 12 గంటల సమయంలో డీఆర్ఐ బృందం తమ కస్టడీలోకి తీసుకుని తరలించింది.

# ఏప్రిల్ 4న చలో కిష్టాపూర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ

## పోస్టర్ రిలీజ్ చేసిన అంబేద్కర్ ప్రజా సంఘాల నాయకులు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా దోమ మండలం కిష్టాపూర్ గ్రామంలో భారత మాజీ ప్రధాని బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ ఏప్రిల్ 4న జరిగే కార్యక్రమం చలో కిష్టాపూర్ వాల్ పోస్టర్ ను చౌడపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పరిగి అశోక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగుళ్లపల్లి మొగులయ్య, తెలంగాణ పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ కోస్గి.వెంకట్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులతో కలిసి మంగళవారం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ, అలాగే తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా విగ్ర ఆవిష్కరణ ఉంటుందని వారు తెలిపారు. చౌడపూర్ మండలంలోని అంబేద్కర్ సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు అలాగే రాజకీయ పార్టీల నాయకులు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంతిగారి సురేందర్, ప్రజా సంఘాల నాయకులు దేవనోనిగూడ. వెంకటన్న ఉమ్మడి కుల్కచర్ల మండల మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, చౌడపూర్ గ్రామ సర్పంచ్ పరిగి నవీన్ కుమార్, మందిపాల్ గ్రామ సర్పంచ్ నాగరాజ్ యాదవ్, ఉపసర్పంచ్ నవీన్, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు, చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల ప్రధాన కార్యదర్శి కుమార్, అంబేద్కర్ సంఘం సభ్యులు బన్నీ చందు శ్రీకాంత్ మల్లయ్య శ్రీను వెంకటయ్య నర్సింలు రాజకుమార్ ప్రశాంత్ మహేష్, దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నవీన్, చౌడపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి కరుణాకర్ వార్డు సభ్యులు పరిగి భరత్ కుమార్, మందిపాల్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కోస్గి శివకుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి మాతృమూర్తి చంద్రకళలమ్మ ఇటీవల స్వర్గస్తులైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చంద్రకళలమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం రంజిత్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్పు మాటలు చెప్పారు. చంద్రకళలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ఈ లోటును భరించే శక్తిని ఇవ్వాలని సీఎం ఆకాంక్షించారు...

# పేద ప్రజల భరోసాయే ముఖ్యమంత్రి సహాయ నిధి



**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** ప్రజా పాలనలో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. నాంపల్లి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 77 మంది లబ్ధిదారులకు మునుగోడు శాసనసభ్య కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 28 లక్షల 48 వేల ఐదువందల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగింది. అట్టి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ పల్లెల్లోని వివిధ గ్రామాలకు చెందిన ఎంతో మంది పేద ప్రజలకు ఆనారోగ్యాలకు గురైనప్పుడు అత్యవసరమై హాస్పిటల్ లో చికిత్స పొందిన వారి ఖర్చుల నిమిత్తం అత్యవసర సమయంలో ఖర్చుల నిమిత్తం ఆర్థిక భరోసా కల్పించేదే ముఖ్యమంత్రి సహాయ నిధి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, స్థానిక ఉప సర్పంచ్ పానుగంటి నిర్మల వెంకటయ్య గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ నెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళా నాయకులు అభిమానులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.


# పేద ప్రజల భరోసాయే ముఖ్యమంత్రి సహాయ నిధి





**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** ప్రజా పాలనలో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. నాంపల్లి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 77 మంది లబ్ధిదారులకు మునుగోడు శాసనసభ్య కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 28 లక్షల 48 వేల ఐదువందల రూపాయలు లబ్ధి చేకూర్చడం జరిగింది. అట్టి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ పల్లెల్లోని వివిధ గ్రామాలకు చెందిన ఎంతో మంది పేద ప్రజలకు ఆనారోగ్యాలకు గురైనప్పుడు అత్యవసరమై హాస్పిటల్ లో చికిత్స పొందిన వారి ఖర్చుల నిమిత్తం అత్యవసర సమయంలో ఖర్చుల నిమిత్తం ఆర్థిక భరోసా కల్పించేదే ముఖ్యమంత్రి సహాయ నిధి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, స్థానిక ఉప సర్పంచ్ పానుగంటి నిర్మల వెంకటయ్య గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ నెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళా నాయకులు అభిమానులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.


# నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా వేడుకలు





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారద విద్యానికేతన్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ నిరంజన్ రెడ్డి, గండిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణి , జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రామేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ పూర్ణిమ భరత్ కుమార్ మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే పిల్లలకు మంచి నీతి, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత, మంచి అలవాట్లు, సేవాభావం వంటి విలువలను తల్లిదండ్రులు స్వయంగా పాటిస్తూ పిల్లలకు నేర్పాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతో పాటు డాన్స్, సంగీతం వంటి తమకు ఇష్టమైన రంగాల్లో కూడా ప్రత్యేక శిక్షణ పొందేలా ప్రోత్సహించాలని అన్నారు. ప్రీ-ప్రైమరీ పూర్తి చేసుకున్న యూకేజీ విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఘనంగా గ్రాడ్యుయేషన్ నిర్వహించారు. ఎంఈఓ నిరంజన్ రెడ్డి గ్రాడ్యుయేషన్ దుస్తుల్లో ఉన్న చిన్నారుల ప్రతిభను, వారి ఆటపాటలను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ భరత్ కుమార్ చేతుల మీదుగా యూకేజీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూకేజీ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.....

# విపంచి ఫౌండేషన్ వారి చేయూత



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 31:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకీ గ్రామం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజు విపంచి ఫౌండేషన్ వారి సహకారంతో గురుకుల పాఠశాలలో సీటు పొందిన విద్యార్థులకు అభినందన సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఇడెం రాధ శ్రీనివాస్ మరియు, విపంచి చైర్మన్ ఎనుమల శ్రీనివాస్,గౌరవ సలహాదారు నాగభూషణంఅమ్మ ఆధర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పులగం సులోచన,గ్రామ ఉప సర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ రావడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు. అదేవిధంగా విపంచి ఫౌండేషన్ వారు అందించిన చేయూతను అభినందించడం జరిగింది. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి , విద్యార్థుల భావి భవిష్యత్తుకు సహాయ సహకారాలు అందించిన విపంచి ఫౌండేషన్ బాధ్యులు అనుమల శ్రీనివాస్ ని గౌరవ సలహాదారు నాగభూషణ్ ని,విపంచి ఫౌండేషన్ గ్రామ బాధ్యులు నకిరేకంటి సతీష్ ని పాఠశాల అభివృద్ధి దాతలు ఇడెం శ్రీనివాస్,సర్పంచ్ ఇడెం రాధ శ్రీనివాస్ సత్కరించడం జరిగింది. అదేవిధంగా గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ , సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టె సోమిరెడ్డి,ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ,మందుగుల వెంకటయ్య,కోసనం మాధవి, నకిరేకంటి అశ్విని,రాజేశ్వరి పాల్గొనడం జరిగింది.

# ఎస్సి ఎస్టీల శ్రేయస్సు కోసమే పౌరహక్కుల కార్యక్రమం:దాసరి తిరుమలేష్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 31:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం ముషిపట్ల గ్రామంలో ఆర్ఐ కాసోజు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ మాట్లాడుతూ కుల మత జాతి లింగ బేధాలు అని లేకుండా గ్రామంలోని ప్రతి ఒక్కరు కలసి ఉండాలని గ్రామంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వ పరంగా అందాల్సిన డబ్బులు ఆలస్యం కాకుండా వెంటనే వారికి చెక్కులు అందచేయ్యాలని ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులల్లో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారలు ప్రభుత్వం వెంటనే అందచేయ్యాలని కోరారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వలు ఎస్సి ఎస్టీలకు సంబందించి అమలు చేస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమంపై అందరూ అవగాహనా చేసుకొని ముందుకు సాగాలని కోరుతూ ప్రతి ఒక్క అధికారి ఎస్సి ఎస్టీలు తమ న్యాయమైన పనులపై తమ దగ్గరకు వస్తే ఆలస్యం చెయ్యకుండా వెంటనే చెయ్యాలని, ముక్యంగా ఎస్సి ఎస్టీ కేసులల్లో ఎస్సి ఎస్టీలు రాజీలు కుదుర్చుకోవద్దు అని న్యాయపరంగానే పోరాడాలని ఎస్సి ఎస్టీలు కూడా తప్పుడు కేసులు నమోదు చెయ్యొద్దని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇటీవలే ఆర్ఐగా బాధ్యతలు తీసుకొని తొలిసారి ఈకార్యక్రమం నిర్వహించిన కాసోజు రవికి శుభాకాంక్షలు తెలియచేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి, ఎస్ఐ సతీష్,ఏపీఓ జనార్ధన్ రెడ్డి,ఏఆర్ఐ రవీంద్ర చారి,ఏపీఎం పకీరయ్య,పంచాయతీ సెంక్రెటరీ యాదగిరి,జిపిఓ ప్రవీణ్,సీసీ భాస్కర్,హెచ్డబ్ల్యూఓ అశోక్, హెచ్ ఏ(ఎఫ్)మంజుల,ఏడబ్ల్యూటీ భార్గవి,ఏఎస్ఐ శ్రీనువాస్,ఉప సర్పంచ్ నోముల అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మచ్చగిరి,వీబీకే దేవేంద్ర,వార్డ్ సభ్యులు కొల్లు సునీత,ఎలిమినేటి నవీన్ రెడ్డి, బుశిపాక శ్రీకాంత్,చెనగోని పావని, బుశిపాక పద్మ,నేర్లకంటి మచ్చగిరి,బుశిపాక రమేష్, బుశిపాక నరేష్,యాదగిరి, అంజి,అశోక్,నరేష్,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేటలో హైడ్రా బుల్డోజర్ల గర్జన!

## 150 ఫీట్ల ప్రధాన రహదారికి విముక్తి

## అక్రమంగా వెలసిన 10 దుకాణాలు నేలమట్టం

## ట్రాఫిక్ కష్టాలకు చెక్.. హర్షం వ్యక్తం చేసిన స్థానికులు



**కుత్బుల్లాపూర్, మార్చి 31 (క్రైమ్ మిర్రర్):** ప్రజా రహదారులను తమ జాగీరులా భావించి అక్రమాలకు పాల్పడుతున్న కబ్జాదారుల ఆటలను హైడ్రా అధికారులు సాగనివ్వడం లేదు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా దుండిగల్ -- గండిమైసమ్మ మండలం బౌరంపేటలో మంగళవారం హైడ్రా అధికారులు కొరడా ఝుళిపించారు. గండిమైసమ్మ--మియాపూర్ 150 అడుగుల ప్రధాన రహదారిని ఆక్రమించి నిర్మించిన అక్రమ షెడ్లను నేలమట్టం చేశారు. బౌరంపేట గ్రామ పరిధిలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఓ వ్యక్తి అక్రమంగా స్థలాన్ని ఆక్రమించాడు. అక్కడ తాత్కాలికంగా 10 షెడ్లను నిర్మించి.. స్క్రాప్ తదితర వ్యాపారాలకు అద్దెకు ఇచ్చి దందా సాగిస్తున్నాడు. ఈ ఆక్రమణల కారణంగా రోడ్డు ఇరుకుగా మారి నిత్యం తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుండటంతో.. వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై ఫిర్యాదులు అందుకున్న హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఆక్రమణల వల్లే ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని నిర్ధారించారు. వెంటనే ఆ షాపుల నిర్వాహకులకు రెండు నెలల క్రితమే నోటీసులు జారీ చేసి, ఖాళీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. గడువు ముగియడంతో మంగళవారం రంగంలోకి దిగిన అధికారులు.. రహదారిని ఆనుకుని ఉన్న 10 అక్రమ షెడ్లను పూర్తిగా తొలగించారు. దీంతో ఇన్నాళ్లు నరకప్రాయంగా మారిన ట్రాఫిక్ కష్టాలు తీరడంతో.. హైడ్రా అధికారుల యాక్షన్‌పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# వేసవిలో రాత్రివేళ...ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## చౌటుప్పల్ సిఐ జి. మన్మధ కుమార్




**చౌటుప్పల్,మార్చి 31, క్రైమ్ మిర్రర్:** రాత్రివేళలో దొంగతనాల ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఐ మన్మధకుమార్ తెలిపారు. చౌటుప్పల్ మండల పరిధిలోని పట్టణ, గ్రామాల ప్రజలు వేసవి కాలంలో చాలా మంది ప్రజలు వారి ఇంటి డాబాలపైన, ఆరుబయట వరండాలలో కుటుంబ సమేతంగా నిద్రించడానికి ఇష్టపడుతుంటారని ,అట్టి సమయములో చాలా మంది ఇంటి కి తాళాలు వేయకుండా ఆదమర్చి నిద్రపోయే వేళ ఇదే ఆదునుగా భావించి దొంగలు ఇండ్లలోకి ప్రవేశించి విలువైన బంగారం,వెండి విలువైన వస్తువులు, నగదును దొంగతనముగా దోచుకుని వెళ్లే ప్రమాదం ఉందని సిఐ తెలిపారు., కొందరు ఆరుబయట పండుకొని ఉండగా వారి మెడలో నుండి బగరు పూస్తేల త్రాడు ఇతర విలువైన వస్తువూలు దోచుకునే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా శుభకార్యాల నిమిత్తం పొరుగు గ్రామాలకు, బందువుల ఇంటికి వెళ్ళు వారు, తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వీలైతే ప్రతి ఒక్కరూ వారి స్తోమతకు తగ్గ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినచో వెంటనే 100కు డయల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలని కోరారు.అదే మాదిరిగా ప్రతి గ్రామములో, పట్టణంలోని కాలనివాసులు తప్పకుండ కేమరాలు అమార్చుకోవాలన్నారు. ఇంటి పరిసరాలు మెయిన్ గేట్ వద్ద రాత్రి వేళ లైట్లు వెలుగుతూ ఉండేలా చూసుకోవాలన్నారు. రాత్రివేళ అపరిచిత వ్యక్తులు కాలనీలలో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఎక్కువ రోజులు ఊరు వెళుతుంటే స్థానిక పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని తద్వారా పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. చిన్న,పెద్ద షాప్ లు,కంపనీల వారు తప్పనిసరి సీసీ కెమెరాలు అమార్చుకోవాలని తెలిపారు.అవి పనిచేసే విధానాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు.

# రోడ్డు భద్రత అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఖమ్మం సీపీ సునీల్ దత్







## ఖమ్మం సీపీని సన్మానిస్తున్న సర్పంచులు

## అవగాహన సదస్సుకు హాజరైన గ్రామస్తులు, విద్యార్థులు, పలు రాజకీయ పార్టీల నాయకులు

## రోడ్డు భద్రతపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

## ఖమ్మం జిల్లా సీపీ సునీల్ దత్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** నేలకొండపల్లి రోడ్డు భద్రతప ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని తద్వారా ప్రమాదాలకు గురి కాకుండా సేఫ్ గా ఉండొచ్చని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని శ్రీకర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, ప్రాణ నష్టాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన - ప్రగతి' ప్రణాళికలో భాగంగా రహదారి భద్రతపై ప్రతి ఇంటికి సందేశం చేరాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను మానుకోవాలని సూచించారు. ప్రమాద బాధితులను ఆదుకునే వారికి ప్రభుత్వం 'రహవీర్' పురస్కారంతో నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం సీపీ, ఏసిపి, ఎస్సై లను శాలువతో ఘనంగా సన్మానించారు ఇతర అనంతరం రహదారిపై వేగ నియంత్రణ సూచిక బోర్డులను ఆయన స్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపి తిరుపతి రెడ్డి, ఎస్ఐ సంతోష్, ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్ అనాసాగరం, మోటాపురం బోదులబండ రాయగూడెం గ్రామ సర్పంచ్లు బొడ్డు రాంబాబు, ఏలూరి రామారావు, కట్టెకోల నాగార్జున, బోయిన వేణు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, ఆరెకట్ల గురవయ్య, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, నంబురి రామారావు, సర్పంచులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్




**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల హక్కులను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మణికొండ బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎస్బి నియామలను అమలు చేయాలని కార్మికుల డిమాండ్ చేయడం పూర్తిగా న్యాయసమ్మతం అని మణికొండ నాయకులు ఇబ్రహీంబాగ్ విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్న కార్మికులకు సంపూర్ణ సంఘీభావం లె లిపారు. సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న కార్మికులను ఇంకా తాత్కాలికంగా చూడటం అన్యాయమని సమాన పనికి సమాన వేతనం అనే సూత్రాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు. కార్మికుల భద్రత, ఉద్యోగ హామీ, సంక్షేమం కూడా ప్రభుత్వ కనీస బాధ్యత అందుకు పూర్తి బాధ్యత అధికారుల నిర్లక్ష్యం వల్లే కార్మికులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ఆలస్యం చేయడం అంగీకారయోగ్యం కానేకాదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు ప్రారంభించి స్పష్టమైన హామీలు ఇవ్వాలని, లేనియడల కార్మికుల న్యాయమైన డిమాండ్లను విస్మరిస్తే పెద్దస్థాయి ఉద్యమాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తుమ్మల మురళీధర్ రెడ్డి

## నియామకమైన మురళీధర్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జితేందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన తుమ్మల మురళీధర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైనందున వారిని మంగళవారం రోజున బిజెపి జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జితేందర్ రెడ్డి మాట్లాడుతూ మురళీధర్ రెడ్డి బిజెపిలో ఇంకా ఏన్నో ఉన్నత పదవులు అధిరోహించాలనీ కోరుకుంటున్నట్లు తెలియజేసారు.

# తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులుగా తోకల శ్రీనివాస్‌రెడ్డి నియామకం



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులుగా తోకల శ్రీనివాస్‌రెడ్డి నియామతులైయ్యారు. ఈ సందర్భంగా అధిష్టానం ఆయనను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా తనవంతు బాధ్యత వహిస్తానన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేం చేసేందుకు ప్రయత్నిస్తానన్నారు. నాయకులను, కార్యకర్తలను కలుపుకోని ముందుకు సాగుతామన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించిన కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులుగా నియమితులైన తోకల శ్రీనివాస్‌రెడ్డిని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్‌ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్‌ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తున్న తోకల శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర కార్యవర్గంలో స్థానం దక్కడం గర్వకారణమన్నారు. ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలను సమన్వయం చేస్తూ రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు కలిసి పని చేద్దామని పేర్కొన్నారు.

# బైక్‌స్టంట్స్ చేస్తున్న నలుగురిని అరెస్టు చేసిన అత్తాపూర్ పోలీసులు

గండిపేట(క్రైం మిర్రర్): ప్రధాన రహదారులపై రాత్రి సమయాల్లో బైక్ స్టంట్స్ చేస్తున్న నలుగురిని అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. అత్తాపూర్ పెట్రోల్ సిబ్బంది డ్యూటీ చేస్తున్న మయంలో ఈ నెల 27వ తేదీన ఎండి అమీర్‌బాబా(21), మహ్మద్ అశ్వక్(19), మహ్మద్ సమీరుద్దీన్(26), మహ్మద్ నసీత్(20)లు రక్షక వాహనం ముందే బైక్ స్టంట్స్ చేస్తూ కనిపించారన్నారు. టిఎస్09ఎఫ్ఎల్1262పై రకరకాల విన్యాసాలు చేస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేసేలా వాహనాన్ని నడిపించారన్నారు. ఈ సమయంలో వెనుక నుంచి వస్తున్న మరో ఇద్దరు స్నేహితులు ఈ స్టంట్స్‌ను వీడియోలు తీసుకున్నారన్నారు. మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకోని స్టేషన్‌కు తరలించామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# మణికొండ ఎల్లమ్మ చెరువును సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు





ఎల్లమ్మ చెరువు స్థలాన్ని కాపాడాలని డిమాండ్

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తలపెట్టిన ప్రజలతో ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణలో ల్యాంకోహిల్స్? వద్ద గల ఎల్లమ్మ చెరువును పరిశీలించారు. ప్రకృతి సిద్ధమైన గురుత్వాకర్షణ శక్తితో జల ప్రవాహం గొలుసు కట్టు విధానంగా దుర్గం చెరువు, మల్కంచెరువు, ఖాజాగూడ చెరువు, ఎల్లమ్మ చెరువు, బుల్కాపూర్ నాలా, పంందెం వాగు, ఇబ్రహీంబాగ్‌ల గూండా మూసీనదిలోకి చేరేదన్నారు. మణికొండ సర్వే నెంబర్ 215లో 22 ఎకరాల 26 గుంటలుగా ఉన్న ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాలలోని బఫర్ జోన్ స్థలాలు కాస్తా బిల్డర్ల ఆక్రమణలకు గురై కుచించుకుపోయిందన్నారు. ఏడు వ్యవసాయ బావులు మొత్తంగా కనుమరుగైయ్యాయన్నారు. ప్రస్తుతం ఎల్లమ్మ చెరువు కాస్తా డైనేజీ మురుగు నీటితో నిండి ఉందన్నారు. చెరువు పారుదల అగలుగు ఏమో మురుగు నీటి పారుదల పైపుగా మారాడం జరిగిందన్నారు. సహజ సిద్ధమైన మణికొండ ఎల్లమ్మ చెరువు విషయపై హైడ్రా అధికారులు స్పందించి సర్వే చేసి హద్దు బందులు నిర్ణయించాలన్నారు. సంబంధిత ప్రభుత్వ స్థలాలను కాపాడుతూ ప్రజల కోసం సుందీరకరణ చేసి ఆకర్షనీయంగా మార్చితే పేరు ప్రఖ్యాతలు పొందుతుందని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్‌రెడ్డి, రాఘవరెడ్డి, డి.లక్ష్మణ్, సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ముఉపేంద్రనాథ్‌రెడ్డి, అందే లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, భానుచందర్, మహమ్మద్ ఆరిఫ్, విజయలక్ష్మి, సుమనళిని, రాజేంద్రప్రసాద్, చెరుకూరి బాలాజీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కిస్మత్‌పూర్ ప్రైమరీ స్కూల్‌ను తెలుగు మీడియం నుంచి ఇంగ్లీష్ మీడియంకు మార్చాలి

### బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు నీరుడు పవన్‌సాయి

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా సౌకర్యాల కల్పనకు అధికారులు కృషి చేయాలని బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు నీరుడు పవన్‌సాయి కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు, మండల విద్యాధికారి నిరంజన్‌లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లో 10వ తరగతి వరకు పాఠశాలను ఏర్పాటు చేయాలన్నారు. కిస్మత్‌పూర్ ప్రై మరీ స్కూల్‌లను తెలుగు మీడియం నుంచి ఇంగ్లీష్ మీడియంకు మార్చాలన్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ జాగీరులో ఏడు ప్రై మరీ స్కూల్స్, మూడు అప్పర్ ప్రై మరీ స్కూల్స్, ఒక జెడ్‌పిహెచ్ఎస్ హై స్కూల్స్ ఉన్నాయన్నారు. ఒకటే పదవ తరగతి ఉండటం వలన అజీజ్‌నగర్, బుద్వేలబు, రాజేంద్రనగర్ సర్కిల్‌కి చాలా మంది విద్యార్థులు అక్కడికి వెళ్లవలసి వస్తుందన్నారు. విద్యార్థులకు ఈ పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. వారి తల్లిదండ్రులు తమ ఆడబిడ్డలను అంత దూరం పంపించడం ఇష్టం లేక ఆడపిల్లలను మధ్యలోనే చదువు ఆపివేస్తున్నారన్నారు. కిస్మత్‌పూర్ ప్రై మరీ స్కూల్‌ను తెలుగు మీడియం నుంచి ఇంగ్లీష్ మీడియంకు మార్చుతూ వచ్చే సంవత్సరం నుంచి ఒక క్లాస్ పెంచదగలరని కోరారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పదవ తరగతి వరకు పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## పోటాపోటీగా సాగిన ఉప్పర్‌పల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలు



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ ఉప్పరపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం నిర్వహించారు పోటాపోటీన జరిగిన ఎన్నికల్లో దాదాపు 250 మంద న్యాయవాదులు తమ ఓటు హక్కు ద్వారా ఎన్ని కోవడం జరిగింది ఎస్ వెంకట్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. గెలిచిన అభ్యర్థులు సంఘం అభివృద్ధికి తోడ్పాడాలని సభ్యులైన యొక్క సమస్యలపై పరిష్కరించే ఒదుకు కృషి చేయాలని న్యాయవాదులు తెలిపారు. రాజేంద్రనగర్ ఉప్పరపల్లి ప్రధాన కార్యదర్శిగా బీ నరసింహ చారి గెలుపొందారు ఈ సందర్భంగా న్యాయవాదులు నరసింహ చారి కి శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా నరసింహ చారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి తోటి న్యావాదులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు అర్ధరాత్రి వరకు జరిగిన ఎన్నికల్లో ప్రేమవతి పెట్ చెందిన నరసింహ చారి ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు ఈ పదవి కాలం ఒక సంవత్సరం పాటు ఉంటుందని తెలియపరిచారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన తోకల శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించిన అత్తాపూర్ డివిజన్ నాయకులు

**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా తోకల శ్రీనివాస్‌రెడ్డి నియమితులైయ్యారు. ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ విజయడంకా మోగించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్, వెంకట్‌రెడ్డి, శశికాంత్‌శర్మ, అమర్నాథ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, విజయస్వామి, భాస్కర్, పాండుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కొండెక్కిన చికెన్ ధరలు

### తక్కువ మార్జిన్ తో ఇబ్బంది పడుతున్న చికెన్ షాప్ యజమానులు.. బందుకు పిలుపు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని లాభాలు లేక వ్యాపారం చేయలేని పరిస్థితి . అప్పుల్లో కూరుకుపోయిన చిన్న వ్యాపారులు . సామాన్యులకు అందకుండా చికెన్ ధరలు విపరీతంగా పెరిగాయి గాని వచ్చే లాభాలు తక్కువగా ఉన్నాయి వాటిలోనే షాప్ అద్దెలు , పనిచేసే వర్కర్లకు జీతాలు , కరెంట్ బిల్లు కట్టుకోవాలి . ఈ పరిస్థితిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్ యజమానులందరూ ఒక తాటి మీదికి వచ్చి ఈ బందును ప్రకటించడం జరిగిందని ఖమ్మం పట్టణ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ (తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు రి.నెం. 57/2004 ) అధ్యక్షులు పార సత్యనారాయణ అన్నారు . తగ్గించిన మార్జిన్ ను సరిచేసే వరకు ఒకటో తారీకు నుండి షాప్ లు మూసివేస్తున్నాము కావున చికెన్ షాప్ యజమానులందరూ తమ మద్దతు తెలుపుతూ సహకరించాలని ఖమ్మం జిల్లాలో జరిగిన సమావేశంలో కోరారు . పౌల్ట్రీ కంపెనీలు దిగొచ్చేవరకు ఈ బంద్ కొనసాగుతుందని తీర్మానించడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం , మయూరి శ్రీను , భవాని రాము , మధుపాల్ రెడ్డి , మురళి,యాసిన్,వాసు, ఉదయ్,నరేష్, శేషగిరిరావు,హన్మంతరావు , శేఖర్ , రెహమాన్ తదితరులు పాల్గొన్నారు .



## తెలంగాణ రాష్ట్రంలో సంస్థగతంగా బూత్ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేస్తా

### భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియమితులైన తోకల శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ పార్టీ తనపై నమ్మముంచి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు, బీజేపీ పార్టీ ముఖ్యనాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీని తెలంగాణ రాష్ట్రంలో సంస్థగతంగా బూత్ స్థాయి నుంచి సంస్థగతంగా అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకం ఒక విప్లవం





## రూ.10 వేల కోట్ల మైలురాయిని చేరడం హర్షనీయం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం అద్భుత విజయానికి ప్రతీకగా శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9, 2023న ప్రారంభించిన మహాలోఇ్మ పథకం 10 వేల కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణాల మైలురాయిని విజయవంతంగా అధిగమించిందన్నారు. ప్రతి రోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు సాధారణ మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించి వారిని అభినందించారు. పథకం విజయవంతమైన సందర్భంగా ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులు, మహిళలతో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. డిసెంబర్ 9, 2023 నుంచి నేటి వరకు కోట్ల మంది మహిళలు సురక్షితంగా, ఉచితంగా ప్రయాణించడం గర్వకారణమన్నారు. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ విజయోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళా శక్తికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

### మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ కె.చంద్రశేఖర్

గండిపేట(క్రైం మిర్రర్): అరైవ్ అలీవ్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్‌లో భాగంగా శంకర్ ఐ హాస్పిటల్ హెడ్ రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో నార్సింగి పరిధిలోని 30 మంది డ్రైవర్లకు ఉచిత కంటీ పరీక్షలను నిర్వహించారు. అవెర్నెస్ ప్రోగ్రామంకు మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ కె.చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమనిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ పి.ఆంజనేయులు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఏ.రాజేష్‌గౌడ్, నార్సింగి ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# చౌదరిగూడ గ్రామ పంచాయతీ అభివృద్ధికి బాటలు

## రూ.29 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్





గండిపేట(క్రైం మిర్రర్): శంషాబాద్ మండలం చౌదరిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మించిన అంతర్గత సిసి రోడ్డును రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ప్రారంభించారు. సీఆర్ఆర్ ఫండ్ కింద మంజూరైన 29 లక్షల రూపాయల నిధులతో గ్రామ పంచాయతీలోని ప్రధాన వీధుల్లో ఈ సీసీ రోడ్డును అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించడం జరిగింది. గ్రామ సరిహద్దు వద్ద ఎమ్మెల్యేకి స్థానిక నేతలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గత కొంత కాలంగా వర్షాకాలంలో ఇబ్బందిపడుతున్న తమ వీధుల్లో సీసీ రోడ్డు నిర్మించడంపై గ్రామస్తులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. చౌదరిగూడ గ్రామంలో రూ.29 లక్షల సిఆర్ఆర్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే వరకు కృషి కొనసాగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిలింగం, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నార్సింగిలో చెరువు భూమిని కాపాడిన హైడ్రా

## రూ,.700 కోట్ల విలువైన చెరువు భూమి స్వాధీనం






**గండిపేట(క్రైం మిర్రర్):** చెరువుల పరిరక్షణే ధ్యేయంగా హైడ్రా అధికారులు తాజాగా నార్సింగిలోని నాగిరెడ్డికుంటపై ఉక్కుపాదం మోపారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే భారీ యంత్రాలతో రంగంలోకి దిగిన అధికారులు ఆక్రమణలకు గురైన సుమారు 8 ఎకరాల 24 గుంటల చెరువు భూమిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.700 కోట్లు ఉంటుందని అంచానా వేస్తున్నారు. సర్వే నెంబర్ 487లోని నాగిరెడ్డి కుంటకు ఆనకోని ఉన్న ప్రభుత్వ బూమిని ఎన్‌సిసి అర్బన్ కంపెనీ ఆక్రమించినట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కాంక్రీట్ మిక్సింగ్ ప్లాంట్లు, ఇతర భారీ యంత్రాలను జేసీబీల ద్వారా నేలమట్టం చేశారు. లేబర్ క్యాంప్ తొలగించి అక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లను పూర్తిగా ఖాళీ చేయించి వాటిని తొలగించారు. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి స్వాధీనం చేసుకున్న భూమి తిరిగి ఆక్రమణలకు గురి కాకుండా అధికారులు వెంటనే చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. హైడ్రా చర్యలపై భూ యజమానులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. తమ వద్ద ప్రభుత్వం జారీ చేసిన పట్టా పాస్ పుస్తకాలు, ధరణి రికారులలు ఉన్నాయని వారు వాధిస్తున్నారు. ప్రభుత్వమే మాకు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చిందని రికార్డుల ప్రకారం ఇది ప్రైవేటు భూమి అన్నారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా, రికార్డులు పరిశీలించకుండా హైడ్రా అధికారులు ఇలా చేయడం సరికాదన్నారు. దీనిపై హైకోర్టును ఆశ్రయిస్తామని యజమానులు స్పష్టం చేశారు. చెరువును ఆనుకోని ఉన్న అపార్ట్?మెంట్ వాసులు కూడా తమ సామాగ్రిని, బిల్డింగ్ కనెక్షన్ వస్తువులను చెరువు భూమిలో ఉంచడంతో అధికారులు వాటిని కూడా తొలగించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే ఎంతటి వారౌనా వదిలేది లేదని ఈ చర్యలు నిరంతరం కొనసాగుతాయని హైడ్రా అధికారులు హెచ్చరించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నార్సింగి పోలీసులు భారీ భద్రతను పర్యవేక్షించారు.

# కష్టపడి పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్





**కూకట్ పల్లి, మార్చి 31 (క్రైమ్ మిర్రర్):** పార్టీలో కష్టపడే వారిని, యువతను, మహిళలను గుర్తించి తగిన రీతిలో పదవులు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్ లో ఇప్పటికే పెరిగిన డివిజన్లో తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలు సైతం అధిక సంఖ్యలో పెరగనున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించి వారి సేవలను పార్టీ వియోగించుకోవడంతోపాటు వారికి తగిన రీతిలో పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేయడం వారితో మమేకమవ్వడం సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం వంటి పనులతో పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అలాంటివారినే పార్టీ గుర్తిస్తుందన్నారు. కష్టపడే వారిపైనే విమర్శలు రావడం సహజమని అలాంటి వాటిని పరిగణలోకి తీసుకోవద్దన్నారు. యువతను గుర్తించి తగు రీతిలో వారికి అవకాశాలు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి మోయిజ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ భవ్య, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రమ్య యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు బొమ్మక అజయ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జులు రామ్ రెడ్డి, హరి ప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ హరి, జిల్లా జనరల్ సెక్రెటరీ సల్మాన్ , కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సలీం, జిల్లా స్థాయి నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బుద్వేల్ గ్రామ క్రైస్తవ సోదరులకు అండగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బుద్వేల్ గ్రామములో క్రైస్తవ సోదరులు గత 60 సంవత్సరాలుగా ఈస్టర్ ప్రార్ధనలు జరుపుకుంటూ ఉన్న స్థలం రాజేంద్రనగర్ ప్రధాన దారిలో జోనల్ ఆఫీస్ పక్కన ఉన్నది ఆ యొక్క స్థలములో ప్రార్ధనలు జరుపుకొనుటకు వీలుగా చదును చేస్తున్న సందర్భంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు వచ్చి అడ్డుకొని ప్రార్ధనలకు విగాతం కల్పించే విదంగా చుట్టూ ప్రహరీ గోడలు నిర్మిస్తున్నారు,ఆ విషయం తెలుసుకున్న గ్రామములోని క్రైస్తవ సోదరులు రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన అట్టి స్థలాన్ని సందర్శంచారు. అక్కడ ఉన్న అధికారులతో మాట్లాడారు పోలీస్ వారితో మాట్లాడి ఇక్కడ ప్రార్ధనలు అయ్యే వరకు ఎలాంటి కట్టడాలు చేపట్టవొద్దు అని ప్రజల తో చర్చించాకనే అక్కడ ఎలాంటి పనులు అయిన చేయాలి అని కరాకండిగా చెప్పారు. బాధిత క్రైస్తవ సోదరులతో మాట్లాడి మీ మనోభావాలతో ఆడుకుంటున్నా ఏ ఒక్క అధికారులను మా ప్రభుత్వం వచ్చాక వదలము అని తీవ్ర కంఠముతో హెచ్చరించారు. బుద్వేల్ గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న అక్కడికి చేరుకున్నారు.

# ప్రభుత్వంపై నిర్మోహమాటంగా కోట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు క్రైమ్ మిర్రర్: అసెంబ్లీ సమావేశాల్లో ఈ ప్రాంత ప్రధాన సమస్యలు అయినటువంటి సాగు తాగునీరు ప్రభుత్వ పాఠశాలలు మరియు ఇతర సమస్యలపై నిర్మొహమాటంగా కోట్లాడుతున్నటువంటి వ్యక్తి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని రత్తుపెల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ పేర్కొన్నారు..మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల పక్షాన నిరంతరం కొట్లాడుతున్న నాయకుడిని చూసి ఈ ప్రాంతం గర్వపడుతుందన్నారు..ప్రతిపక్ష నాయకులు సహితం జై కొట్టేలా ప్రభుత్వంపై కొట్లాడుతున్న వ్యక్తి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అని గుర్తుకు తెచ్చారు.

# పదో తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదాం

## మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన ట్రస్మా...

## మండల విద్యాధికారి ఈ గురువారావు



**చౌటుప్పల్,మార్చి 31,క్రైమ్ మిర్రర్ :** పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదామని చౌటుప్పల్ ఎంఈఓ గురువారావు అన్నారు.మంగళవారం చౌటుప్పల్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో ట్రస్మా చౌటుప్పల్ డివిజన్ సమావేశాల్లో చౌటుప్పల్ మండల్ ఎంఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఈ సంవత్సరము 10వ తరగతి ఉత్తీర్ణతను యాదాద్రి జిల్లాని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపుదామని పాఠశాల యాజమాన్యాలకు తెలిపారు. అనంతరం ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ... ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ పావని రమేష్ లను ట్రస్మా సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కెవి కృష్ణారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తండా కృష్ణంరాజు, మంజుల, షాహిదా బేగం, కే కృష్ణారావు, మూర్తి, శ్రీనివాస్, భాస్కరాచారి, షమీమ్, కృష్ణారావు, కోటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, చిన్నపరెడ్డి పాల్గొన్నారు.



# కెపిహెచ్బి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్ రూట్లో వెళ్తే జైలుకే: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జానయ్య

**కూకట్ పల్లి, మార్చి 31 (క్రైమ్ మిర్రర్):** ప్రాణులకు ముప్పు అని తెలిసిన నిమిషం ఆలస్యాన్ని భరించలేక అడ్డదారిలో వెళ్లే వాహనదారులపై కేపీహెచ్బీ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కేపీహెచ్బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదాపూర్ వైపుకు రాంగ్ రూట్లో ద్విచక్ర వాహనాలను నడిపి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినందుకు ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు అయ్యాయి. కెపిహెచ్బి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జానయ్య నేతృత్వంలో కెపిహెచ్బి లోని ఏడవ ఫేస్ సిగ్నల్ సమీపంలో ట్రాఫిక్ నిబంధనలు తొలగించి అపసవ్య దిశలో వెళు_న్న వారిపై కేసులు పెట్టామని ఇన్స్పెక్టర్ తెలిపారు. జిల్లా స్థానిక వార్తలతో పాటు ఉపాధి అవకాశాల కోసం ప్రెస్ మీట్ న్యూస్ యాప్ ను వెంటనే డౌన్లోడ్ చేసుకోవాలని ఇన్స్పెక్టర్ అన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 బుధవారం 1-4-2026

# అట్టహాసంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రమాణ స్వీకారోత్సవం...

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగనికైనా సిద్ధమని టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి లోని టీఎన్జీవో భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు గా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సంగతి విధితమే. ఈ సందర్భంగా వారు భాద్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమానికి హాజరైన ఉద్యోగ సంఘ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం సంక్షేమం, సమస్యల పరిష్కారించే ఎజెండాతో నిర్మాణమైందని అదే లక్ష్యంతో ఎనిమిది దశబ్దాలుగా నిరంతరం పాటుపడుతోందని చెప్పారు. నూతంగా కార్యవర్గంలోకి వచ్చిన వారు సంఘ నియమావాళికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. తమకు పదవులు ముఖ్యం కాదని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే ఎజెండా అన్నారు. మాపైన నమ్మకముంచి మమ్మల్ని రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అన్ని జిల్లాల టిఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులకు కేంద్రసంఘం కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.



**కేంద్ర నాయకత్వాన్ని సన్మానించిన ఖమ్మం నేతలు ...**

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై పదవీ భాధ్యతలు స్వీకరించిన జె ఏ సి చైర్మన్, టిఎన్జీస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి ఉమాదేవి, లను శాలువాలు, పూల, మాలాలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లా నిరంతరంగా శ్రమిస్తోందని దీనికి కేంద్ర సంఘం నాయకత్వం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు, అలాగే ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలో ప్రతినిధ్యం కల్పించినందుకు కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, టిఎన్జీవోస్ జిల్లా అసోసియెట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, నాయకులు బిట్టా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు...

**కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా జయపాల్...**

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలోకి తీసుకున్న జడ్ ఎస్ జయపాల్ కు రాష్ట్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవిని కేటాయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లు జయపాల్ ను ఘనంగా సన్మానించారు. సంఘం ప్రతిష్ట ఇనుమాడించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు ఈసందర్భంగా జయపాల్ మాట్లాడుతూ తనకు పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. తనకు కేంద్ర సంఘం లో అవకాశం కలిపించినదుకు అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపేరు కేంద్ర సంఘానికి ప్రతిపాదించినందుకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, అసోసియెట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గప్రసాద్, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు...

# ఇందిరమ్మ కాలంలో ఇచ్చిన భూములను ప్రైవేట్ బడా బాబులు కబ్జాలు చేస్తున్నారు...!





**రైతులకు న్యాయం చేయాలని కే ఎల్ ఆర్ తో మొరపెట్టుకున్నా రైతులు**

**కాసువాగు భూములపై రైతులతో కె ఎల్ ఆర్ సమీక్షా**

**రెవెన్యూ, పోలీస్ అధికారులతో వివరాలు తెలుసుకున్న కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి**

**కోర్టు కేసులపై ఆరా తీసి రైతులకు న్యాయం చేస్తానాన్న కె ఎల్ ఆర్**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం జి ఎచ్ ఏం సి పరిధి బాలాపూర్ మండలం నాదర్ గుల్ గ్రామంలోని సర్వే నెంబర్ 613 భూముల సమస్యపై రైతులతో కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడారు. మంగళవారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిసి ఎస్సీ, బీసీ రైతులు... తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఇందిరమ్మ కాలంలో ఇచ్చిన భూములను ప్రైవేట్ బడా బాబులు కబ్జాలు చేస్తున్నారని... తమ అవసరాలను ఆసరా చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని నాదర్ గుల్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెవెన్యూ, పోలీస్ అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాసువాగు రైతులు సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జిన్నారం మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఆందోళన తీవ్రం





**జీతాలు చెల్లించకపోవడంపై సిఐటియు ఆగ్రహం**

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 31:** కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమవుతోందని సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు విమర్శించారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ స్టాఫ్ సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో జిన్నారం మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం సమీపంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కమిషనర్, చైర్మన్‌కు యూనియన్ నాయకులు మెమొరాండం సమర్పించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ, జిన్నారం మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న 75 మంది కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ జీవో 62 ప్రకారం కేవలం రూ.9,500 మాత్రమే చెల్లిస్తూ అధికారులు బాధ్యత తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అదీ కూడా ప్రతి నెల సమయానికి ఇవ్వకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని విమర్శించారు. ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ జీవో ప్రకారం కనీస వేతనం రూ.15,600 చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిన్నారం మున్సిపల్‌కు ప్రత్యేక నిధులు కేటాయించకపోతే కార్మికుల సమస్యలు పరిష్కారం కావని, అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. ఆదాయం రూ.32 లక్షలు మాత్రమే ఉండగా, కార్మికుల జీతాల ఖర్చు రూ.86 లక్షలు అవుతుండటం వల్ల పరిస్థితి క్లిష్టంగా మారిందన్నారు. ఇప్పటికే సిఐటియు ఆధ్వర్యంలో సీడీఎంఏ కమిషనర్, జిల్లా కలెక్టర్‌లకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, కార్మికులకు యూనిఫామ్‌లు, గుర్తింపు కార్డులు, సబ్బులు, నూనెలు, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నర్సింలు, శ్రీశైలం, నవీన్, శేఖర్, కృష్ణ, బిక్షపతి, సాలమ్మ, రాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

### 8మంది మహిళా భక్తులు మృత్యువాత

పాట్నా,మార్చి31: బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం. ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## రాష్ట్రంలో ముదరుతున్న ఎండలు

### సాయంత్రాలు పలుచోట్ల వర్షాలు



హైదరాబాద్:రాష్ట్రంలో ప్రస్తుతం భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. పగలంతా భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉక్కపోత, వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. సాయంత్రం ఆకాశం మేఘాలు కమ్ముకొని ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తున్నది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన విడుదల చేసింది.సోమవారం ఎండలు మండిపోయి దాదాపు 30 జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది. జగిత్యాల జిల్లా ఆరుట్లలో అత్యధికంగా 41.9 డిగ్రీలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం, మంచిర్యాల జిల్లా కాసీపేట, నల్లగొండ జిల్లా పెద్దవూర, నిజామాబాద్ జిల్లా భీంగల్‌లో 41.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని పేర్కొన్నది. వచ్చే 4 రోజులు ఉష్ణోగ్రతలు ఇలానే ఉంటాయని వివరించింది.

## చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

### నలుగురు పోలీసులకు గాయాలు

విజయవాడ:కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. మందుగుండు సామగ్రిని పోలీసులు బయట నుంచి తీసుకొచ్చి పీఎస్‌లో పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసున్నట్లు సమాచారం. గాయపడిన వారిలో ఎస్సైతో పాటు పోలీసు వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి పీఎస్‌లోని ఫర్నిచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు దెబ్బతిన్నాయి. చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. పీఎస్‌లో పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాలపాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అనిత ఆదేశించారు.

## నగరంలో కల్తీ నూనె దందా

### వాడేసిన నూనె ప్యాకెట్లలో నింపి అమ్మకం

### ముఠాను గుర్తించి పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్:హైదరాబాద్‌లో కల్తీ వంట నూనె దందా తీవ్ర కలకలం రేపుతోంది. హైటెక్ సిటీలో కల్తీ వంట నూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న సమాచారం వెలుగులోకి వచ్చింది. హోటళ్లలో వాడిన వంటనూనెను కిలోకు రూ.20కు సేకరిస్తున్న ముఠా... దాన్ని వీధి వ్యాపారులకు రూ.70కు అమ్ముతున్నట్లు బయటపడింది. లాభాల కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ముఠా గుట్టు బయటపడింది. నాచారం ప్రాంతంలో శుద్ధి పేరుతో మళ్లీ ప్యాకెట్లలో నింపుతూ దందా చేస్తున్నట్లు గుర్తించారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన మాదాపూర్ పోలీసులు... కల్తీ నూనె సేకరిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేశారు. మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోని రెస్టారెంట్ల నుంచి వాడిన నూనెను సేకరించి.. కర్ణాటక రిజిస్ట్రేషన్ ఆటోలో వందల లీటర్లు తరలిస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు 20 డబ్బాల్లో కల్తీ నూనెను గుర్తించారు. నిందితులు సరైన పత్రాలు చూపించలేక తప్పించుకునే ప్రయత్నం చేశారు. చివరకు వీధి వ్యాపారులకు కల్తీ వంట నూనెను అమ్ముతున్నట్లు పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు.

## పాతబస్తీలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ

### దాడిచేసి సీజ్ చేసిన పోలీసులు

హైదరాబాద్: నగరంలో కలుషిత ఆహార పదార్థాల తయారీపై పోలీసులు మరోసారి కఠిన చర్యలు తీసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటెదాన్ పారిశ్రామిక ప్రాంతంలో నాసిరకం అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారు చేసి విక్రయిస్తున్న కేంద్రంపై కమిషనర్ టాస్క్‌ఫోర్స్ , హెచ్-ఫాస్ట్ బృందం సంయుక్తంగా ఆకస్మిక దాడి నిర్వహించింది. పక్కా సమాచారంతో పోలీసులు ఐడీఏలోని తయారీ సంస్థ పై దాడి చేశారు. ఈ సందర్భంగా హసన్ అలీ రూపానీ (55) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు అబిడ్స్ ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించారు. తనిఖీల్లో ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రంలో తీవ్ర అపరిశుభ్ర పరిస్థితులు వెలుగుచూశాయి. ప్లాస్టిక్ డబ్బాల్లో, పరిశుభ్రతకు విరుద్ధంగా పేస్ట్ తయారు

చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నాణ్యత లేని అల్లం, వెల్లుల్లి తొక్కలను ఉపయోగించి పేస్ట్ తయారు చేస్తున్నట్లు వెల్లడైంది. పేస్ట్ తయారీలో ఎసిటిక్ యాసిడ్, గమ్ పౌడర్ వంటి రసాయనాలు కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. తయారు చేసిన పేస్ట్‌ను బహిరంగ ప్రదేశాల్లో నిల్వ చేయడంతో దుమ్ము, ఈగలు వాలినట్లు పోలీసులు తెలిపారు. ఈ పేస్ట్‌ను హోల్‌సేల్ కిరాణా దుకాణాలు, క్యాటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో నిందితుడు చెలగాటం ఆడుతున్నాడని పేర్కొన్నారు. ఫుడ్ సేఫ్టీ సర్టిఫికేట్ లేకుండానే లాభాపేక్షతో ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. దాడిలో సుమారు రూ.22 లక్షల విలువైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.